# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 12 సంచిక : 203 శనివారం 14-12-2024 పేజీలు : 8 వెల-6


## చంద్రబాబు, పవన్ ఫ్లెక్సీలు పెట్టి ఆక్రమణలు




**విశాఖలో అక్రమార్కుల అతి తెలివి**

**చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఫ్లెక్సీలు పెట్టి మరీ ఆక్రమణలకు పాల్పడుతున్న వైనం**

**విశాఖలో గ్రీన్‌బెల్ట్ ఆక్రమణలపై సిటీ కమిషనర్‌కు ఎమ్మెల్యే విషు?కుమార్ రాజు ఫిర్యాదు**

**మురళీనగర్ హైవే దగ్గర ఆక్రమణలకు పాల్పడిన మెగా మాల్ యాజమాన్యం**

విశాఖపట్నంలో కొందరు అక్రమార్కులు అతి తెలివి ప్రదర్శించి ఆక్రమణలకు పాల్పడుతున్నారని బీజేపీ ఎమ్మెల్యే విషు?కుమార్ రాజు మండిపడ్డారు. ఏకంగా సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఫ్లెక్సీలు పెట్టి మరీ ఆక్రమణలకు పాల్పడుతున్నారని ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విశాఖలో గ్రీన్‌బెల్ట్ ఆక్రమణలపై సిటీ కమిషనర్‌కు ఆయన ఫిర్యాదు చేశారు. మురళీనగర్ హైవే దగ్గర మెగా మాల్ నిర్మించారు. అయితే, ఆ మాల్ యాజమాన్యం చెట్లను తొలగించి, గ్రీన్‌బెల్ట్‌పై నిర్మాణాలు చేపట్టినట్టు విషు?కుమార్ రాజు పేర్కొన్నారు. అంతేగాక ఆ నిర్మాణాలకు చంద్రబాబు, పవన్‌తో పాటు తన ఫ్లెక్సీలను కూడా పెట్టారని, వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన ఫిర్యాదు చేశారు. సిటీ కమిషనర్ ఆదేశాలతో వెంటనే రంగంలోకి దిగిన జీవీఎంసీ ఆక్రమణలను తొలగిస్తోంది.




**జిల్లా కలెక్టర్లకు చంద్రబాబు మార్గనిర్దేశం**

**పనితీరు బాగోకపోతే పక్కన పెట్టేస్తానని హెచ్చరిక**

**తన మార్క్ పాలన ఎలా ఉంటుందో చెప్పిన వైనం**

**ప్రతి డిపార్ట్ మెంట్ గురించి మాట్లాడిన చంద్రబాబు**

**రాష్ట్రాన్ని గాడిలో పెట్టడమే తన లక్ష్యమన్న సీఎం**

**మనం ప్రజా సేవకులమే కానీ... పెత్తందారులం కాదని హెచ్చరిక**

**పనితీరు బాగోకపోతే కలెక్టర్లయినా, మంత్రులయినా పక్కన పెట్టేస్తానని వార్నింగ్**


-మిగతా 2లో


## రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టడమే నా లక్ష్యం

ఏపీని దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా కూటమి ప్రభుత్వం పక్కా ప్రణాళికతో అడుగులు వేస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు తన సుదీర్ఘ పాలన అనుభవంతో మంత్రులు, జిల్లా కలెక్టర్లకు మార్గనిర్దేశం చేస్తూ రాష్ట్ర అభివృద్ధి కోసం అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారు. నిన్న, మొన్న రెండు రోజుల పాటు జరిగిన జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఉన్నతాధికారులు, మంత్రులతో చంద్రబాబు నిర్వహించిన సమీక్షా సమావేశం దీనికి చక్కటి ఉదాహరణగా చెప్పుకోవచ్చు.

తొలి రోజు 9 గంటలు, రెండో రోజు 13 గంటల సేపు ఈ సమావేశాలు కొనసాగాయి. 22 గంటల సేపు కొనసాగిన ఈ సమావేశాల సందరరేగా జిల్లా కలెక్టర్లు ఏం చేయాలనే దానిపై చంద్రబాబు ఫుల్ క్లారిటీ ఇచ్చారు. తన మార్క్ పాలన ఎలా ఉంటుందో మరోసారి అధికారులకు స్పష్టం చేశారు. ఈ సమావేశాల్లో ప్రతి డిపార్ట్ మెంట్ గురించి ఆయన మాట్లాడారు. మనం ప్రజా సేవకులమే కానీ... పెత్తందారులం కాదని హెచ్చరించారు. ప్రజలను ప్రభుత్వంలో భాగస్వాములుగా భావించాలని చెప్పారు.

ఈ సమీక్షా సమావేశాన్ని లైవ్ టెలికాస్ట్ కూడా చేయడం గమనార్హం. కూటమి ప్రభుత్వ ఆశయాలు, ఆకాంక్షలు, ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఎలా ఉంటుందనే విషయాలు అధికారులతో పాటు సామాన్య ప్రజలకు కూడా అర్థమయ్యేందుకు ఇది దోహదపడుతుందనడంలో సందేహం లేదు. ఈ సమావేశం ద్వారా ఏయే శాఖలు ఎలా ముందుకు సాగుతున్నాయనే విషయంపై ప్రజలకు, రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్న అన్ని డిపార్ట్ మెంట్ల ఉద్యోగులకు పూర్తి స్పష్టత వచ్చిందనడం అతిశయోక్తి కాదు.

తాను టీమ్ లీడర్ అని... మీరందరూ తనతో ఎలాంటి అరమరికల్లేకుండా మాట్లాడవచ్చని జిల్లా కలెక్టర్లకు, ఉన్నతాధికారులకు చంద్రబాబు తెలిపారు. పనితీరు బాగోకపోతే జిల్లా కలెక్టర్లయినా, మంత్రులైనా పక్కన పెట్టేస్తానని హెచ్చరించారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి సమీక్ష నిర్వహిస్తానని... పనితీరు బాగున్న వారిని సరైన స్థానంలో పెడతానని చెప్పారు. నాశనమైన రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టాలనేదే తన లక్ష్యమని, ప్రజలు ఇచ్చిన తీర్పును నిలబెట్టుకోవాల్సిన బాధ్యత తమపై ఉందని... దాన్ని సాధించాలంటే తాను కఠినంగా ఉండక తప్పదని అన్నారు.

ప్రభుత్వ కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలను భాగస్వాములను చేయాలని... అలాగని వారు చెప్పిన పనులన్నీ చేయాల్సిన అవసరం లేదని చంద్రబాబు చెప్పారు. తప్పుడు పనులు చేస్తే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అన్నారు. ఏం చేయాలి? ఏం చేయకూడదు? అనేది దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగాలని చెప్పారు.

## చంద్రబాబుకు ఇదంతా అవసరమా అనిపిస్తుంది: పవన్ కల్యాణ్

**విజయవాడలో విజన్-2047 డాక్యుమెంట్ ఆవిష్కరణ**

**హాజరైన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

**చంద్రబాబు నాయకత్వ సామర్థ్యం అమోఘం అని కితాబు**


2లో





విజయవాడలో స్వరా?ంధ్ర విజన్-2047 డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా పాల్గొన్నారు. విజన్ డాక్యుమెంట్ పై సంతకం చేసిన అనంతరం పవన్ ప్రసంగించారు. రాష్ట్రాన్ని ముందుకు నడిపించే ఈ స్వరా?ంధ్ర విజన్-2047 డాక్యుమెంట్ విడుదల కార్యక్రమంలో భాగస్వామం కావడం తనకెంతో ఆనందం కలిగిస్తోందని పవన్ అన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం తొందరపడింది.

**సంధ్య థియేటర్ ఘటనలో అల్లు అర్జున్ అరెస్ట్**

**అరెస్ట్ సరికాదన్న బొత్స**

**సున్నితమైన అంశాల్లో ఆలోచించి అడుగేయాలని హితవు**




సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాటలో మహిళ మృతికి హీరో అల్లు అర్జున్ ను బాధ్యుడ్ని చేస్తూ, అరెస్ట్ చేయడం సరికాదన్న వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. వైసీపీ ఎమ్మెల్సీ,


2లో


## మౌలిక వసతులు హార్డ్ వేర్ అయితే... ఉపాధ్యాయులు సాఫ్ట్ వేర్: నారా లోకేశ్

**ఉపాధ్యాయ సంఘాలతో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సమావేశం**

**ఫలితాల సాధనే లక్ష్యంగా సంస్కరణలు అమలు**

**గత ప్రభుత్వంలో మాదిరిగా తమ వద్ద పరదాలు ఉండవన్న మంత్రి**




ప్రభుత్వ పాఠశాలల్లో ఫలితాల సాధనే లక్ష్యంగా సంస్కరణలు అమలుచేయాలని నిర?యించామని, ఇప్పుడు అమలుచేయలేకపోతే రాబోయే పదేళ్లలో ప్రభుత్వ విద్యావ్యవస్థ మనుగడే ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. జీవో. 117 రద్దు నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, 100 రోజుల ప్రణాళిక, ఉపాధ్యాయ బదిలీలు,

## ఆర్బీఐకి రష్యా భాషలో బాంబు బెదిరింపు.. నెలలో రెండోసారి

**ఆర్బీఐ అధికారిక వెబ్‌సైట్‌కు రష్యన్ భాషలో ఈమెయిల్**

**బాంబులతో ఆర్బీఐ భవనాన్ని పేల్చివేయబోతున్నట్టు బెదిరింపు**

**గత నెల 16న కూడా బాంబు బెదిరింపు అందుకున్న ఆర్బీఐ**




దేశంలో బాంబు బెదిరింపు ఘటనలు కొనసాగుతున్నాయి. గత నెలలో విమానయాన సంస్థలకు వందలాది బాంబు బెదిరింపులు వచ్చాయి. స్కూళ్లు, ఇతర సంస్థలకు అయితే లెక్కేలేదు. ఇవన్నీ ఉత్తుత్తి బెదిరింపులేనని తేలింది. ఆ తర్వాత సద్దుమణిగిన ఈ వ్యవహారం మళ్లీ మొదలైంది. తాజాగా, భారతీయ రిజర్వు బ్యాంకుకు రష్యన్ భాషలో బాంబు బెదిరింపు వచ్చింది. ముంబైలోని ఆర్బీఐ భవనాన్ని బాంబులతో పేల్చి వేయబోతున్నట్టు చెబుతూ నిన్న మధ్యాహ్నం ఆర్బీఐ అధికారిక వెబ్‌సైట్‌కు రష్యన్ భాషలో ఈమెయిల్ వచ్చింది.

## ఒక యోగిలా ఉన్నారు... ఆయనను చూస్తుంటే చేతులెత్తి నమస్కరించాలనిపిస్తోంది: మంత్రి పయ్యావుల

**విజయవాడలో స్వరా?ంధ్ర విజన్-2047 కార్యక్రమం**

**హాజరైన పయ్యావుల కేశవ్**

**ముఖ్యమంత్రి చంద్రబాబుపై ప్రశంసల వర్షం**


2లో





విజయవాడ ఇందిరా గాంధీ స్టేడియంలో ఇవాళ స్వరా?ంధ్ర విజన్-2047 కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, విద్యా, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో విజన్-2047 డాక్యుమెంట్ ను ఆవిష్కరించారు.

## తెలంగాణ ప్రభుత్వం తొందరపడింది.

అల్లు అర్జున్ ను అరెస్ట్ చేయడం ద్వారా ప్రభుత్వం తొందరపాటు చర్యకు పాల్పడిందని వ్యాఖ్యానించారు. గతంలో గోదావరి పుష్కరాల్లో తొక్కిసలాట జరిగి పలువురు చనిపోయారని, ఆ ఘటనకు ఎవర్ని బాధ్యులుగా చేశారని బొత్స ప్రశ్నించారు. సున్నితమైన అంశాల్లో చర్యలు తీసుకునేటప్పుడు ప్రభుత్వంలో ఉన్న పెద్దలు ఆలోచించి అడుగేయాలని హితవు పలికారు.

సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాటలో మహిళ మ ృతి చెందడం బాధాకరమని, కానీ అధికారంలో ఉన్నవాళ్లు సంయమనం పాటించాలని సూచించారు. ఈ ఘటనలో పోలీసుల వైఫల్యం ఉందని భావిస్తున్నట్టు బొత్స తెలిపారు.

## ఆర్బీఐకి రష్యా భాషలో బాంబు బెదిరింపు.. నెలలో రెండోసారి

సమాచారం అందుకున్న పోలీసులు గుర్తు తెలియని వ్యక్తిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఆర్బీఐకి నెల రోజుల్లో ఇది రెండో బాంబు బెదిరింపు. గత నెల 16న ఆర్బీఐ కస్టమర్ కేర్‌కు ఇలాంటి బెదిరింపే వచ్చింది. తాను లష్కరే తాయిబా సీఈవోనని చెబుతూ కాలర్ ఈ బెదిరింపునకు పాల్పడ్డాడు. తాజా బెదిరింపు నేపథ్యంలో ఆర్బీఐ వద్ద పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు.

## మద్దతు ధరతో వరి ధాన్యాన్ని కొనుగోలు చేయండి

**రైస్ మిల్లర్లు, ట్రేడర్లను సూచించిన జాయింట్ కలెక్టర్ సి. విషు? చరణ్**



నంద్యాల ప్రతినిధి డిసెంబర్ 13పల్లె వెలుగు

రైతు నష్టపోకుండా మద్దతు ధరతో వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని జాయింట్ కలెక్టర్ సి. విషు? చరణ్ రైస్ మిల్లర్లు, ట్రేడర్లను సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కానారేన్స్ హాలులో వరి ధాన్యం మద్దతు ధరతో కొనుగోలు అంశంపై రైస్ మిల్లర్లు, ట్రేడర్లతో సమావేశం నిర్వహించారు.

ఈ సందరరేగా జాయింట్ కలెక్టర్ సి. విషు? చరణ్ మాట్లాడుతూ ప్రస్తుత వ్యవసాయ సంవత్సరంలో జిల్లాలో వరి పంట దిగుబడి అధికంగా వచ్చిందన్నారు. జిల్లాలో ఎన్డీఎల్ ఆర్7 మరియు బిపిటి 5204 వెరైటీ రకాల వరి ధాన్యం దిగుబడులు జిల్లాలో అధికంగా వచ్చాయన్నారు.

రైతులు పండించిన వరి ధాన్యానికి మన రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాలలో కూడా మంచి ధర ఉందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రస్తుత సీజన్లో వాతావరణ పరిస్థితుల దృష్ట్యా పంట దిగుబడి అధికంగా రావడం వలన కొంతమేర ధరలు తగ్గాయన్నారు. కొన్నిచోట్ల వరి ధాన్యంలో తేమశాతం సాకుగా చూపి మిల్లర్లు, ట్రేడర్లు మద్దతు ధర కంటే తక్కువ ధరకు దాన్యం కొనుగోలు చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందన్నారు. తేమశాతం తక్కువగా చూపి రైతుల నుండి ధాన్యాన్ని మద్దతు ధర కంటే తక్కువ ధరకు కొనుగోలు చేసినట్లయితే అలాంటి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ తెలిపారు. రైతులు తమ ధాన్యంలో తేమ శాతాన్ని సమీపంలోని రైతు సేవా కేంద్రాల్లో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఏ ఒక్క రైతు మద్దతు ధర కంటే తమ ధాన్యాన్ని విక్రయించి నష్టపోవద్దని జాయింట్ కలెక్టర్ ఈ సందరరేగా రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ వెంకట్రాముడు, డిఏం సివిల్ సప్లై రాజు నాయక్, అన్ని రైస్ మిల్లర్ల ట్రేడర్లు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని మళ్లీ గాడీలో పెట్టడమే నా లక్ష్యం

పెండింగ్ లో ఉన్న అర్జీలను మూడు నెలల్లో పరిష్కరించాలని... ప్రజల్లో ప్రభుత్వం పట్ల సానుకూల వాతావరణాన్ని నెలకొల్పాలని అన్నారు. పాలనలో వేగం పెరగాలని... మార్పు అనేది స్పష్టంగా కనపడాలని చెప్పారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో మీ పాత్ర చాలా కీలకమని అన్నారు. యంత్రాంగంలో అవినీతికి, నిర్లక్ష్యానికి తావు లేకుండా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రతి దానికి నిధులు అవసరం లేదని... వినూత్నమైన ఆలోచనలతో సమస్యలను పరిష్కరించవచ్చని తెలిపారు.

జిల్లా కలెక్టర్లు లేవనెత్తిన ప్రతి అంశాన్ని విన్న చంద్రబాబు అక్కడికక్కడే వాటికి పరిష్కారాలను సూచించారు. పూర్తి సమాచారంతో రాని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అవగాహన, సమాచారం లేకుండా రావడం వల్ల ఉపయోగం లేదని చెప్పారు. ప్రతి విషయంపై అందరికీ అవగాహన ఉండాలని అన్నారు.

**చంద్రబాబు చెప్పిన కీలక అంశాలు:**

వ్యవసాయానికి అత్యధిక ప్రాధాన్యతను ఇవ్వాలి. రైతుకు చిన్న సమస్య కూడా రాకూడదు. పోర్ట్ అయినా, స్టీల్ ప్లాంట్ అయినా, ఏ అభివ ృద్ధి ప్రాజెక్ట్ అయినా రైతులను భాగస్వాములను చేయాలి.

అమరావతి భూసేకరణ విధానం అత్యుత్తమ మోడల్.

అన్ని ప్రాంతాల్లో ఉపాధి కల్పనకు ప్రాధాన్యతను ఇస్తాం.

అమరావతి, తిరుపతి, విశాఖలపై ప్రత్యేక దృష్టి సారిస్తాం.

దేశంలోని టాప్ టెన్ యూనివర్సిటీలు, స్కూళ్లు, ఆసుపత్రులు అమరావతిలో ఏర్పాటయ్యేలా కృషి చేస్తున్నాం.

2050 నాటికి అమరావతిలో 15 లక్షల ఉపాధి అవకాశాలు వస్తాయి. వీటిలో 20 నుంచి 25 శాతం ఉద్యోగాలు ఈ ఐదేళ్లలోనే వస్తాయి.

ప్రతి కుటుంబం నుంచి పారిశ్రామికవేత్త వచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం.

విద్యుత్ ధరలు యూనిట్ కు 30 నుంచి 40 పైసలు తగ్గించాలి.

పీఎం సూర్యఘర్ కింద ప్రతి ఇంటి మీద విద్యుత్ ఉత్పత్తి జరగాలి. ఉత్పత్తి అయిన విద్యుత్ ను ఉపయోగించుకుని... మిగిలిన దాన్ని అమ్ముకోవచ్చు. ఇళ్లపై విద్యుదుత్పత్తిని జిల్లా కలెక్టర్లు ప్రోత్సహించాలి.

తూర్పు తీరంలో భారీ పోర్టును నిర్మించేందుకు కృషి చేస్తున్నాం.

సముద్ర తీరం వెంట రహదారిని నిర్మించి దాన్ని జాతీయ రహదారులకు అనుసంధానించాలి.

రాష్ట్రంలో ఎక్కడినుంచైనా గంట సమయంలో వెళ్లేలా విమానాశ్రయాలు ఉండాలి.

కొందరు నేరస్తులు రాజకీయ ముసుగులో ఉన్నారు. సోషల్ మీడియాలో ఇష్టం వచ్చినట్టు పోస్టులు పెడుతున్నారు. వీటి నియంత్రణకు మంత్రులు లోకేశ్, అనిత, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్ లతో కమిటీని ఏర్పాటు చేస్తున్నాం.

## చంద్రబాబుకు ఇదంతా అవసరమా అనిపిస్తుంది: పవన్

యువకుడిగా ఉన్నప్పుడు ఎంతో సాధించాలని ఉండేదని, చాలా నేర్చుకోవాలనిపించేదని తెలిపారు. ఒక పది ఇరవై ఏళ్ల తర్వాత నువ్వు ఎలా ఉండాలనేది ముందుగా రాసిపెట్టుకోవాలని ఓ పుస్తకంలో చూశానని పవన్ వెల్లడించారు. ఒక పెద్ద నటుడ్ని అవ్వాలనో, బిజినెస్ మేన్ అవ్వాలనో, డాక్టర్ అవ్వాలనో రాసుకున్నప్పుడు చాలా హాస్యాస్పదంగా అనిపిస్తుంది... కానీ అది ఒక దిక్సూచి అని పేర్కొన్నారు.

"చంద్రబాబు విజన్-2020 అన్నప్పుడు మాదాపూర్ లో మేం చూసింది రాళ్లు గుట్టలే. కానీ చంద్రబాబు సైబర్ సిటీని చూశారు. తాజ్ మహల్ నిర్మాణానికి రాళ్లెత్తిన కూలీలు గుర్తు లేకపోవచ్చు కానీ... ఆ నిర్మాణం గుర్తుండిపోతుంది. అలాంటిదే సైబర్ సిటీ కూడా. ఈ రోజున ఇన్ని లక్షల మందికి ఉపాధి కల్పిస్తోన్న సైబర్ సిటీకి రూపకర్త చంద్రబాబే.

ఇవాళ విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరిస్తున్నప్పుడు మనసుకు చాలా తృప్తిగా అనిపించింది. కోట్ల మంది ప్రజలకు బలం ఇవ్వడానికి, ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి ఇది బాటలు పరుస్తుంది. వ్యక్తి వ్యవస్థను నిర్మిస్తే... ఆ తర్వాత వ్యవస్థ వ్యక్తులను తయారుచేస్తుంది. చంద్రబాబు సుదీర్ఘ అనుభవం, నాయకత్వ సామర్థ్యం అమోఘమైనవి. నిద్రాహారాలు లేకుండా ఆయన పడే తపన చూస్తుంటే... ఆయనకు ఇదంతా అవసరమా అని చాలామందికి అనిపిస్తుంటుంది.

ఓవైపు నాలుగు దశాబ్దాల అనుభవం ఉన్న పార్టీని నడిపించాలి... పార్టీ వ్యక్తుల్లో ఆశలు ఉంటాయి... వాటిని పరిగణనలోకి తీసుకోవాలి... మరోవైపు తన కుటుంబాన్నే కాకుండా ఐదు కోట్ల మంది ప్రజలు తన కుటుంబంలా చూసుకోవాలి... వారి అవసరాలు తీర్చాలి... ఇంకో వైపు రాజకీయ ప్రత్యర్థులు చేసే దాడులు తట్టుకోవాలి... ఇవన్నీ ఎదుర్కొంటూ నిలబడడం చంద్రబాబు ప్రత్యేకత.

ప్రధాని నరేంద్ర మోదీ వికసిత భారత్ గురించి ఆలోచిస్తుంటారు... దాన్లో విజన్-2047 కూడా ఓ అంతరాగేం. ఒక వ్యక్తి కంటే కల... కోట్లాది మంది కలగంటే అది ఒక పరిపూర? సంకల్పం... అదే మన స్వరా?ంధ్ర విజన్-2047" అని పవన్ కల్యాణ్ వివరించారు.

## మౌలిక వసతులు హార్డ్ వేర్ అయితే... ఉపాధ్యాయులు సాఫ్ట్ వేర్: నారా లోకేశ్

పదోన్నతులు తదితర అంశాలపై ఉపాధ్యాయ సంఘాలతో లోకేశ్ శుక్రవారం నాడు ఉండవల్లి నివాసంలో 4 గంటలపాటు సుదీరంగా చర్చించారు. ఈ సందరరేగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడారు.

"రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడ్డాక గత ఆరు నెలలుగా లెర్నింగ్ అవుట్ కమ్స్ పై దృష్టి సారించాం. ఇందులో భాగంగా పాఠశాల విద్య ఉన్నతాధికారులు ప్రతివారం ఉపాధ్యాయ సంఘాలతో సమస్యలపై నిరంతరం చర్చలు జరుపుతున్నారు. గత ప్రభుత్వంలో మాదిరిగా మావద్ద పరదాలు ఉండవు. ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలంతా ప్రజలకు అందుబాటులో ఉంటారు.

సంస్కరణల అమలులో కొన్ని పొరపాట్లు జరిగితే సంబంధిత నిర?యాలను వెనక్కి తీసుకోవడానికి వెనకాడం. అపార్ ఐడి నమోదు 70 శాతం పూర్తయ్యాక కొన్ని సమస్యలు మా దృష్టికి వచ్చాయి. వాటి పరిష్కారం కోసం ప్రత్యేక ప్రణాళిక రూపొందించాం.

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సంఖ్య ప్రతి ఏటా తగ్గుతూ వస్తోంది. డ్రాపవుట్స్ కూడా పెరుగుతున్న నేపథ్యంలో ఇప్పుడు సంస్కరణలు అమలుచేయడం అనివార్యం. ముఖ్యంగా ముస్లిం కుటుంబాల్లో ఈ సమస్య అధికంగా ఉంది. ఫలితాల విషయంలో ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు స్కూళ్లతో పోటీపడాలి. ఇందులో భాగంగా ఇటీవల మెగా పీటీఎంను విజయవంతంగా నిర్వహించాం. ఫలితాల మెరుగుదలకు ప్రభుత్వం, ఉపాధ్యాయులతోపాటు తల్లిదండ్రులు కూడా బాధ్యత తీసుకోవాలన్నదే మా ఉద్దేశం. ఇందుకు అనుగుణంగా విధివిధానాలు రూపొందిస్తున్నాం.

ఎస్సీ, ఎస్టీ కాలనీల్లోని ప్రాథమిక పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించాలి. ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త చాగంటి కోటేశ్వరరావు సూచనలమేరకు బాలల్లో నైతిక విలువలు, మహిళలను గౌరవించేలా పాఠ్యాంశాలు రూపొందిస్తాం.

విధినిర్వహణలో మ ృతిచెందిన ఉపాధ్యాయుల కుటుంబసభ్యులకు కారుణ్య నియామకాలు చేపడతాం. ఉపాధ్యాయులపై అనవసరమైన యాప్ ల భారం తగ్గించాం. ఇంకా అమలులో ఉన్న నాన్ అకడమికమ్ యాప్ ల బాధ్యతను తొలగించే అంశాన్ని పరిశీలిస్తాం. మౌలిక సదుపాయాలు హార్డ్ వేర్ అయితే టీచర్లు సాఫ్ట్ వేర్ లాంటి వారు. రాబోయే అయిదేళ్లలో ఆంధ్ర మోడల్ ఎడ్యుకేషన్ మా లక్ష్యం. ఉపాధ్యాయుల సహకారంతోనే అది సాధ్యం" అని లోకేశ్ వివరించారు.

**పదోన్నతులకు అవకాశం కల్పించండి**

సమావేశంలో ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ... 20ఏళ్లు సర్వీసు పూర్తిచేసిన సెకండరీ టీచర్ కేవలం స్కూల్ అసిస్టెంట్, హెచ్ ఎం పదోన్నతితోనే ఆగిపోతున్నారు, లెక్చరర్లు, డివైఇఓ వంటి ప్రమోషన్లు కల్పించే అంశాన్ని పరిశీలించాలని కోరారు. ఇటీవల నిర్వహించిన డివైఈఓ పోస్టుల భర్తీకి సంబంధించిన సమస్యలను మంత్రి దృష్టికి తెచ్చారు. ఆకస్మిక తనిఖీల్లో ఉపాధ్యాయుల తొలి తప్పిదానికే తీవ్రమైన చర్యలు అమలుచేస్తున్నారని, ఈ విషయంలో పట్టువిడుపుతో వ్యవహరించాలని సూచించారు. 100రోజుల ప్రణాళికలో ఆదివారాలను మినహాయించాలని విన్నవించారు.

## ఒక యోగిలా ఉన్నారు... ఆయనను చూస్తుంటే చేతులెత్తి నమస్కరించాలనిపిస్తోంది: మంత్రి పయ్యావుల

ఈ సందరరేగా మంత్రి పయ్యావుల ప్రసంగిస్తూ... ఈ రోజు ఎంతో చారిత్రాత్మక దినం అని వెల్లడించారు. రాష్ట్ర భవిష్యత్ ను నిర్దేశించే విజన్ డాక్యుమెంట్ ను ఆవిష్కరించుకున్నామని, ఇందులో మనందరం భాగస్వాములం కావడం అదృష్టంగా భావించాలని తెలిపారు.

"ఇవాళ చంద్రబాబు ఆవిష్కరించిన డాక్యుమెంట్ ఏదైతే ఉందో, అది కన్సల్టెంట్లు తయారు చేసిన పుస్తకం కాదు. దీనివెనుక చంద్రబాబు రాత్రింబవళ్లు పడిన శ్రమ ఉంది. సచివాలయంలో గంటల తరబడి ఉంటూ, భోజనం కూడా చేయకుండా, శాఖలవారీగా... ప్రజలకు ఏం కావాలన్నదానిపై ఆయన తన ఆలోచనలను విజన్ డాక్యుమెంట్ రూపంలో తీసుకువచ్చారు. చంద్రబాబు ఆలోచనలకు ప్రతిరూపమే ఈ విజన్ డాక్యుమెంట్-2047.

దేశంలో విజన్ డాక్యుమెంట్లకు మూల పురుషుడు ఎవరంటే మన ముఖ్యమంత్రి చంద్రబాబే. 1994లో ముఖ్యమంత్రి కాగానే విజన్-2020 డాక్యుమెంట్ తయారు చేస్తే, అప్పటి ప్రతిపక్ష నేతలు ఎంతో అపహాస్యం చేశారు. ఆనాడు ఐటీ విప్లవం అందిపుచ్చుకోవడానికి ఇంటర్నెట్ కావాలి అంటే... ఇంటర్నెట్ కాదు పంపు సెట్ కావాలన్నారు. ఇవాళ ఆ పంపు సెట్ నే ఇంటర్నెట్ ద్వారా నడిపే దశకు మనం చేరుకున్నామంటే అందుకు కారణం చంద్రబాబు.

ఈ విజన్ డాక్యుమెంట్ అంటే ఏ కంప్యూటరో కాదు... కాడి పట్టిన రైతన్నకు ఏం కావాలి? పొలంలో పనిచేసే కూలీకి ఏం కావాలి? వారి పిల్లలకు ఏం కావాలి, వారు భవిష్యత్తులో ఉన్నత స్థానానికి ఎలా ఎదగాలి అనేది ఆలోచన చేసేదే ఈ విజన్ డాక్యుమెంట్-2047. ఐటీ విప్లవాన్ని అందిపుచ్చుకోవాలని నాడు విజన్-2020లో పేర్కొంటే చాలామంది నవ్వారు. కానీ ఇవాళ దాని ఫలితాలు చూస్తున్నాం.

ఆనాడు కేవలం 10 ఇంజినీరింగ్ కాలేజీలు ఉంటే, విజన్-2020 అనంతరం వాటి సంఖ్య 250కి పెరిగింది. అందులో చదువుకున్న పిల్లలు ఐటీ రంగంలో ప్రపంచవ్యాప్తంగా ఉపాధి పొందుతున్నారంటే అదీ విజన్ డాక్యుమెంట్. అమెరికాలో అత్యంత అధికంగా సంపాదించేవాళ్లు ఎవరంటే... మన తెలుగు పిల్లలే... అందుకు కారణం చంద్రబాబు విజన్-2020.

ఆ విజన్ కు ప్రబల తార్కాణం హైదరాబాద్ రూపంలో మన కళ్ల ముందే ఉంది. దాని మీద కూడా అనేక భాష్యాలు చెప్పారు. నిజాం కట్టిన హైదరాబాద్ ను చూశాం... బ్రిటీష్ వాళ్లు ఏర్పరచిన సికింద్రాబాద్ ను చూశాం.... మన కళ్ల ముందు చంద్రబాబు తీసుకువచ్చిన సైబరాబాద్ ను ఇవాళ చూస్తున్నాం.... ఆ సైబరాబాద్ ఇచ్చిన లక్షల ఉద్యోగాలను కూడా చూస్తున్నాం... ఆ లక్షల ఉద్యోగాలతో బాగుపడిన మన కుటుంబాలను కూడా చూస్తున్నాం... అదీ విజన్ అంటే... అదీ నాయకత్వం అంటే!

పరిపాలన అంటే ప్రజావేదికలను కుప్పకూల్చడం కాదు... పారిశ్రామికవేత్తలను తరిమేయడం కాదు... జల వనరుల ప్రాజెక్టులను నిలిపేయడం కాదు, రహదారులను గుంతలమయంగా చేయడం కాదు, పేదలను పట్టించుకోకపోవడం కాదు... అన్ని వర్గాలను అభివృద్ధి దిశగా నడిపించడమే నాయకత్వం.

హైదరాబాద్ ఇవాళ ఒక విశ్వనగరంగా ఎదిగింది. ఆ నగర భవిష్యత్ ను తీర్చిదిద్దిన చంద్రబాబు మాత్రం ఒక యోగి లాగా నిర్లిప్తంగా తన పని తాను చేసుకుపోతున్నారు. ఈ రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేయాలని కలలు కంటున్నారు. లక్ష్యం దిశగా అడుగులు వేస్తున్న ఆ నాయకుడిని చూస్తుంటే చేతులెత్తి నమస్కారం చేయాలనిపిస్తుంది. మనందరం ఏడింటికి లేచి, పనులు చూసుకుని మళ్లీ రాత్రి తొమ్మిదింటికో, పదింటికో టీవీ చూసి పడుకుంటే... ఒక్క మనిషి మాత్రం ఈ రాష్ట్రం కోసం పనిచేస్తూనే ఉంటాడు. ఎన్నోసార్లు ఆయన సెక్రటేరియట్ లోనే రాత్రి భోజనం చేశారు. ఎవరి కోసం ఇదంతా! ఈ జీవితం అనేది ప్రజలకే అంకితం అని చంద్రబాబు నిశ్చయించుకున్నారు" అంటూ పయ్యావుల వివరించారు.



# ప్రతి ఇంటి వద్ద చెత్త సేకరణ విధిగా నిర్వహించాలి.







### కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి చీఫ్ బ్యూరో డిసెంబర్ 13 పల్లె వెలుగు** తిరుపతి నగరంలో ప్రతి ఇంటి వద్ద, వ్యాపార సముదాయాల వద్ద నుండి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరణ చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ, ఇంటింటి చెత్త సేకరణ, వాహనాల జి.పి.ఎస్. ట్యాగింగ్, వాహనాల రూట్ మ్యాప్ తదితర అంశాలపై హెల్త్, ఇంజినీరింగ్ అధికారులతో శుక్రవారం సమావేశమై సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని ఇంటింటి వద్ద నుండి, వ్యాపార సముదాయాలు, అపార్ట్మెంట్లు నుండి తడి, పొడి చెత్త సేకరణ విధిగా చేపట్టాలని అన్నారు. వాహనాలు ఏ ఏ మార్గాల్లో ఎన్ని గంటలకు వెళుతున్నాయి, వాహనంతో పాటు ఎంతమంది వెళుతున్నారు అని విషయాలు నమోదు చేయాలని అన్నారు. వంద శాతం ముఖ ఆధారిత హాజరు నమోదు చేపట్టాలని అన్నారు. ప్రతి వాహనానికి జి.పి.ఎస్. ఏర్పాటు ఎక్కడ తిరుగుతున్నాయి అనే విషయాలు రికార్డు చేయాలని అన్నారు. తెల్లవారు జామునే నగరంలోని చెత్త కుప్పలు తొలగించి, పారిశుద్ధ్య పనులు చేయాలని అధికారులను ఆదేశించారు. మురుగు నీటి కాలువల్లో చెత్త తొలగింపు నిత్యం జరిగేలా చూడాలని అన్నారు. బల్క్ వేస్ట్ జనరేటర్స్ ను గుర్తించి వారే చెత్త నిర్వహణ చేసేలా చర్యలు చేపట్టాలని అన్నారు. వార్డులకు ప్రత్యేకంగా నియమించిన అధికారులు పర్యవేక్షించి మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణకు క ృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, డి.ఈ.లు మహేష్, రమణ, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.సి.పి. మాహాపాత్ర, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, రవి, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు రెడ్డి, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతీ, శానిటరీ ఇన్స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం




**ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 13 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం శ్రీ కాళికామాతా ఆలయ కమిటీ చైర్మన్, ప్రముఖ శిల్పి దురగడ్డ రవీంద్రచారి జన్మదినం సందర్భంగా రోగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ గంగన్న మాట్లాడుతూ శిల్పి రవీంద్ర చారికి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దయవల్ల ఆయురారోగ్య ఐశ్వర్యాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు, దురగడ్డ సావిత్రమ్మ, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం.



**బేతంచెర్ల డిసెంబర్ 13 పల్లె వెలుగు** బేతంచెర్ల పట్టణం గౌరీపేటలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ వ్రతం సందర్భంగా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 108 సార్లు హనుమాన చాలీసా పారాయణం భక్తులతో నిర్వహించడం జరిగింది. లోక కళ్యాణార్థం శుక్రవారం నాడు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కుక్కల బెడద నివారణకు పకడ్బందీ చర్యలు







### నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు
### రోజు 35 శునకాలకు కుటుంబ
### నియంత్రణ ఆపరేషన్లకు కసరత్తు

**కర్నూలు పల్లె వెలుగు** నగరంలో వీధి కుక్కల బెడద నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అన్నారు. శుక్రవారం గార్గేపురం డంప్‌యార్డులోని కుక్కల సంతాన నియంత్రణ ఆపరేషన్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో వీధి శునకాల బెడద ఎక్కువ అయినట్లు ప్రజాప్రతినిధులు, ప్రజల నుండి అనేక ఫిర్యాదులు వస్తున్నాయని. వాటన్నింటినీ పరిగణనలోకి తీసుకుని, సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలను వేగవంతం చేసినట్లు వెల్లడించారు. ఇప్పటి వరకు డంప్ యార్డులో ఉన్న కుక్కల సంతాన నియంత్రణ కేంద్రంలో ప్రతి రోజూ 20 శునకాలకు ఆపరేషన్లను చేయడానికి సౌకర్యాలు ఉన్నాయని, అదనంగా మరో 15 శునకాలకు ఆపరేషన్లు నిర్వహించడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అందుకు సంబంధించిన నిర్మాణాలను చేపట్టేందుకు అవసరమైన ప్రతిపాదనలు రూపొందించి త్వరలో పనులు ప్రారంభిస్తామని, పనులను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. వీటి నిర్వహణ కోసం యానిమల్ వెలేఫేర్ బోర్డు ఆఫ్ ఇండియా (ఏడబ్ల్యూబీఐ) మార్గదర్శకాలను పాటించామని, అక్కడి నుండి త్వరలో అనుమతులు వస్తాయన్నారు. వచ్చిన వెంటనే తొలి దశగా ప్రతిరోజూ 20 కుక్కలకు ఆపరేషన్లు నిర్వహిస్తామన్నారు. ఇదేకాకుండా నగరంలో పూర్తి స్థాయిలో కుక్కల బెడద నియంత్రణకు భవిష్యత్తు మరిన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ మల్దన్న, డిఈఈ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ బారాలు తగ్గించాలని ధర్నా



**జూపాడుబంగ్లా డిసెంబర్ 13 పల్లె వెలుగు** ప్రజలపై బాణాలు గా ఉన్న విద్యుత్ ట్రూ ఆఫ్ చార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో క్వాటర్స్ లో కరెంటు బిల్లులను తగలబెట్టి ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కన్వీనర్ కరుణ రాము మాట్లాడుతూ 1750 వేల కోట్ల ప్రజలపై భారాలు మోపడం తగదని వారు అరోపించారు. విద్యుత్ నియంత్రణ మండలి అనుమతులు ఇవ్వడం సరైనది కాదని రాష్ట్రంలో తక్కువ ధరకే విద్యుత్ దొరుకుతున్న గత ప్రభుత్వం 1750 కోట్ల రూపాయలు ఎక్కువ ధరకు విద్యుత్తు కొనుగోలు చేసి ప్రజలపై మోపారన్నారు. ప్రతి ఒక్క రైతుకు గిట్టుబాటు ధర లేదని వ్యవసాయకుల్లో కనీస వేతన చట్టం అమలు చేయడం లేదని అసంఘటిత రంగాలలో పనిచేసిన కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలన్నారు. ఈ విధానాలను వెనక్కి తీసుకోకపోతే రాబోయే రోజుల్లో ప్రజలందరినీ ఐకమత్యం చేసి మరో బషీర్ బాగ్ విద్యుత్ ఉద్యమాన్ని సిపిఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు శివ, రైతు సంఘం నాయకులు లోకా రెడ్డి , నరసింహ, భాష ,తదితరులు పాల్గొన్నారు

## రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి. తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్

**జూపాడుబంగ్లా డిసెంబర్ 13 పల్లె వెలుగు** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ చంద్రశేఖర్ నాయక్ అన్నారు. భూ సమస్యలతో పాటుగా ప్రజలు కార్యాలయాలు చుట్టూ తిరిగి సమయాన్ని వ ృధా చేసుకోకుండా మీ గ్రామాలకే అధికారులు వచ్చి సమస్యలను అడిగి పరిష్కరించేందుకు ఇది మంచి అవకాశం అన్నారు. తాటిపాడులోని సచివాలయం ఆవరణంలో శుక్రవారం జరిగిన సదస్సులో తాసిల్దార్ చంద్రశేఖర్ నాయక్ మాట్లాడుతూ ప్రతి అర్జీని కంప్యూటర్లో నమోదు చేసి ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించ నున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో నాలుగు అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ జి నాగన్న ,సర్వేర్ డి . అతిఫ్, వీఆర్వోలు బాలక ృష?, మహేష్, ప్రవీణ్ ,గ్రామ సర్వేర్లు మదన్, కుమార్ ,కిషోర్ ,టిడిపి నాయకులు క ృషా?రెడ్డి, లక్ష్మన్న గౌడ్, మరియు గ్రామ రైతులు రామక ృషా?రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.




## చదరంగం బాలల మనోవికాసానికి దోహదం చేస్తుంది





### సినీ టీవీ నటుడు సాయికిరణ్
### ముగిసిన రాష్ట్రస్థాయి ర్యాంకింగ్
### చెస్ టోర్నమెంట్

**నంద్యాల జిల్లా బ్యూరో:- డిసెంబర్ 14పల్లె వెలుగు** ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాల చెస్ అసోసియేషన్ నిర్వహణలో రామక ృష? డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ టోర్నమెంట్ ముగింపు ఉత్సవంలో సినీ, టీవీ నటుడు, గాయకుడు సాయికిరణ్ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.

నంద్యాల జిల్లా సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి క ృష? అధ్యక్షతన, ప్రధాన కార్యదర్శి రామ సుబ్బారెడ్డి నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో రామక ృష? విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామక ృషా?రెడ్డి, సినీ నటుడు సాయికిరణ్ ముఖ్య అతిథులుగా పాల్గొని విజేతలకు ట్రోఫీలు పతకాలు అందజేశారు.

ఈ సందర్భంగా సాయికిరణ్ మాట్లాడుతూ ప్రతి చదరంగం మన దేశంలోనే ఆవిర్భవించిందని, క్రమ శిక్షణతో కూడిన నిరంతర సాధన ద్వారా నైపుణ్యాన్ని పెంచుకుని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో విజేతలుగా నిలవడానికి బాలలకు, యువతకు మంచి అవకాశం ఉందన్నారు. 18 సంవత్సరాల వయసులో దొమ్మరాజు గూకేష్ ప్రపంచ ఛాంపియన్ గా భారతదేశం గర్వించే స్థాయిలో విజయం సాధించి అత్యంత చిన్న వయసులో ఈ ఘనత సాధించిన వ్యక్తిగా రికార్డ్ స ృష్టించాడని, అతని స్ఫూర్తితో బాలలు చదరంగంలో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామక ృషా?రెడ్డి, డాక్టర్ రవిక ృష?, నటుడు సాయికిరణ్ లతో పాటు సాయికిరణ్ భార్య స్రవంతి, ఆర్బిటర్ గోవింద జీయర్,లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నిజాముద్దీన్, కార్యదర్శి రమేష్, కోశాధికారి మామిళ్ళ నాగరాజు, ఉపాధ్యక్షులు సోమేశుల నాగరాజు, లయన్స్ క్లబ్ యువజన విభాగం సభ్యులు రాజ్ పవన్, కిషోర్,సుజిత్ రాఘవ,పవన్, రత్నకుమార్ ,సాయి మనోజ్, చదరంగం అసోసియేషన్ సంయుక్త కార్యదర్శులు ఇమామ్ హుస్సేన్ ,రాజా చక్రవర్తి ,కోశాధికారి శ్రీనిష్, పర్యవేక్షకురాలు సుజాత పాల్గొన్నారు.

**రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ చెస్ విజేతలు:**

వివిధ వయసు కేటగిరీలలో ప్రథమ స్థానంలో నిలిచిన వారు బాలికలలో అన్విత( కర్నూలు జిల్లా),పాన్య శ్రీవల్లి (ప్రకాశం జిల్లా),హారిక చౌదరి(అనంతపురం జిల్లా),అక్షయ (క ృషా? జిల్లా),గీతామాధురి (క ృషా? జిల్లా) విజయం సాధించగా బాలుర విభాగంలో శౌరి ఆర్యన్ (కడప జిల్లా),కార్తికేయ (క ృషా? జిల్లా), సాత్విక్ (నెల్లూరు జిల్లా), లలిత్ కౌశిక్ (క ృషా? జిల్లా),అర్జిత్ (నంద్యాల జిల్లా),భార్గవ శ్రీనివాస్ నాయక్ (పల్నాడు జిల్లా) ప్రథమ స్థానంలో నిలిచి జాతీయ స్కూల్ గేమ్స్ చెస్ పోటీలలో పాల్గొనడానికి అర్హత సాధించారు.

## వాహనాల తనిఖీ లో భారీ జరిమానా




**పల్లె వెలుగు డిసెంబర్ :13** జాతీయ రహదారిపై శు క్రవారం తెల్లవారుజామున రెండు గంటల నుండి డోన్ రూరల్ పోలీస్ స్టేషన్ సమీపంలో నిర్వహించిన సాధారణ తనిఖీలలో భాగంగా అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఆరెంజ్ ట్రావెల్స్ కు సంబంధించిన %ూా=01+%4158 బస్ 35 మంది ప్రయాణీకులతో ఖమ్మం నుండి బెంగళూరు వెళ్తుండగా ఆపి తనికి చేయగా రాష్ట్రానికి కట్టవలసిన రోడ్ టాక్స్ కట్టకుండా తిరుగుతున్నట్టు గుర్తించి 4,43,000/-(నాలుగు లక్షల నలభై మూడువేలరూపాయల జరిమానా విధించి వాహనాన్ని సీజ్ చేసి డోన్ ఆర్టీసీ డిపో కు తరలించి ప్రయాణీకులకు ఇబ్బంది కలగకుండా బెంగళూరు వెళ్తున్న ఇతర ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులలో తరలించడం జరిగిందని,

వీటితోపాటు పర్మిట్ లు లేని వాహనాలు మరియు ఓవర్లోడ్ తో వెళుతున్న వాహనాలకు 82000/- ఎనభై రెండువేల రూపాయల జరిమానా విధించామని మొత్తం 5,25000/- జరిమానాలు అని డోన్ మోటార్ వాహనములు తనికి అధికారి క్రాంతి కుమార్ తెలిపారు.

# పది ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణ సాధించాలి-డి ఈ ఓ.





**పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి**

**పాఠశాల తరగతి గదులను తనిఖీ చేసిన డీఈవో , మిడ్ డే మిల్క్ ను పరిశీలించిన విద్యాధికారి ,**

**ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి.**

**విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు ఉత్తమ విద్యను అందించాలి,**

పాములపాడు, డిసెంబర్ 13 పల్లె వెలుగు -: నంద్యాల జిల్లా పాములపాడు మండలం జిల్లా పరిషత్ హైస్కూల్ ను శుక్రవారం జిల్లా విద్యాధికారి జనార్ధన్ రెడ్డి తనిఖీ చేశారు. మండల జిల్లా పరిషత్ హైస్కూల్ జిల్లా విద్యాధికారి ఉదయం 9.30 గంటల సమయంలో ప్రార్థనకు ముందుగా డీఈవో వచ్చారు. పాఠశాలలో 11 మంది ఉపాధ్యాయులు విద్యాబోధనలు అందిస్తున్నారు. 462 మంది విద్యార్థులు ఉన్నారు. ప్రార్థన సమయంలో ప్రధానో పాధ్యాయురాలు గోపాల్, మరో ఉపాధ్యాయులు ఉన్నారు. ప్రార్థన జరుగుతున్న సమయంలోనే ఉపాధ్యాయులు ఒక్కొక్కరూ వచ్చారు. ప్రార్థన ముగిసే సమయానికి (9.45 గంటల) ఇద్దరు ఉపాధ్యాయులు చేరుకున్నారు. అనంతరం డీఈవో పదో తరగతి విద్యార్థులను పుస్తకాలు, యూనిఫాంల గురించి తెలుసుకున్నారు. అదేవిధంగా విద్యార్థులు స్కూల్ ఆవరణంలో నుంచి బయటికి వెళ్లకుండా చూడాలని, స్కూల్ పక్కనే ఉన్న కెసి కెనాల్ దగ్గరికి విద్యార్థులను వెళ్లకుండా జాగ్రత్త వహించాలని అన్నారు.

అలాగే మిడ్ డే మిల్స్ లో నాణ్యత ఉండే విధంగా చేసుకోవాలని , విద్యార్థులకు స్టడీ అవర్స్ ప్రతిరోజు నిర్వహించి వారికి పరీక్షలు నిర్వహించాలని అన్నారు. అలాగే స్కూల్లో ఆవరణంలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఉపాధ్యాయుల అటెండెన్స్ రిజిస్టర్ తనిఖీ చేసి ఉపాధ్యాయులతో విద్యార్థుల పట్ల ప్రేమానురాగాలతో ఉన్నత విద్యను అందించే విధంగా ప్రతి ఒక్క ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. విద్యార్థుల మార్కులకు శాతం గతంలో 85% ఉత్తీర?త సాధించారు. ఈ సంవత్సరం విద్యార్థులకు ఉన్నత విద్యను అందించి, మంచి మార్కులతో ఉత్తీర?త తీసుకురావాలని కోరారు.

# కరెంటు చార్జీలు పెంచి ప్రజలపై భారాలు వేయడం మానుకోవాలి : సిపిఎం








కొత్తపల్లి:డిసెంబర్ 13పల్లె వెలుగు ట్రూ ఆఫ్ చార్జీలు, ఇంధనపు చార్జీలు, సర్దుబాటు చార్జీలు అంటూ రకరకాల పేర్లతో ప్రజల పైన కరెంటు చార్జీల భారాలు మోపడం మానుకోవాలని సిపిఎం మండల. కార్యదర్శ ఎన్ స్వాములు సింగరాజుపల్లి శాఖ కార్యదర్శి ఎన్ దాసు డిమాండ్ చేశారు శుక్రవారం నాడు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెరిగిన కరెంటు చార్జీలకు నిరసనగా సింగరాజు పల్లి గ్రామంలో కరెంట్ బిల్లులు దగ్ధం చేసి నిరసన తెలియజేయడం జరిగింది ఈ సందరరేగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదానీలకు కోట్ల రూపాయలు దోచిపెట్టడానికి సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ద్వారా ఆదాని తో విద్యుత్ ఒప్పందాన్ని చేసుకొని ప్రజలపై లక్షల కోట్ల రూపాయల భారాన్ని మోపనున్నాయి. 2021- 2022 సంవత్సరము నుండి వాడిన కరెంటుకు బిల్లులు చెల్లించినప్పటికీ మళ్లీ ప్రజలను ముక్కుపిండి వసూలు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు 17వేల కోట్ల రూపాయలు భారాన్ని మోపడానికి విద్యుత్ నియంత్రణ మండలి అనుమతులు ఇవ్వడం సరైనది కాదని రాష్ట్రంలో తక్కువ ధరకే విద్యుత్ దొరుకుతున్నప్పటికీ గత ప్రభుత్వం 1750 కోట్ల రూపాయలు ఆదాని నుండి లంచం తీసుకొని ఎక్కువ ధరకు విద్యుత్ కొనుగోలు చేసి ఆ భారాన్ని ప్రజలపై మోపింది గత ప్రభుత్వం విద్యుత్ బారాలు మోపితే చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ వ్యతిరేకించారు స్మార్ట్ మీటర్లు పెడితే పగలగొట్టండి అని లోకేష్ గారు పిలుపునిచ్చారు అధికారంలోకి వచ్చాక గత ప్రభుత్వ విధానాలనే అనుసరిస్తున్నారని విమర్శించారు ఇప్పటికైనా గత ప్రభుత్వం ఆదానీలతో చేసుకున్న ముడుపుల విద్యుత్ఒప్పందాన్ని రద్దు చేయాలని స్మార్ట్ మీటర్లను బిగించకుండా వెనక్కి తీసుకోవాలని ప్రజల పైన వేసే విద్యుత్ బారాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎన్ దేవకుమార్ గ్రామ ప్రజలు ఎం రాజు ఎన్ బాబు ఎం పకీరయ్య ఎన్ పేతురు ఎన్ నరసింహుడు ఎం బాలరాజు ఎన్ చంద్ర ఎన్ సాలన్న ఎన్ విజయుడు పి దాసు తదితరులు పాల్గొన్నారు

## సుస్థిర లక్ష్యాలతో గ్రామాల అభివృద్ధి



జూపాడుబంగ్లా డిసెంబర్ 13 పల్లె వెలుగు పంచాయతీల సుస్థిర భివ ృద్ధిలో భాగస్వాములు కావాలని ఎంపీడీవో గోపిక ృష? తెలిపారు. గ్రామాల సుస్థిరాభివ ృద్ధిపై స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో స్థానికీకరణ ,సుస్థిరత అభివ ృద్ధి లక్ష్యాలపై సర్పంచులు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి, రెండవ రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా ఎంపీడీవో గోపిక ృష? మాట్లాడుతూ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి ఐక్యరాజ్యసమితి తొమ్మిది లక్ష్యాలను నిర్దేశించినట్లు తెలిపారు. ఆ లక్ష్యాలు అమలు చేయడానికి లక్ష్యసాధనకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. అందులో భాగంగా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. గ్రామ అభివ ృద్ధి ప్రణాళికలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. గ్రామాల సుస్థిరాభివ ృద్ధి లక్ష్యాల సాధనకు శిక్షణ కార్యక్రమం ఉపకరిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు పంచాయత్ రాజ్ ఏ ఈ బషీర్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం నాగేంద్రబాబు పంచాయతీ కార్యదర్శులు తిప్పన్న ఏపీవో గౌరీ బాయ్ హౌసింగ్ ఏఈ జ్యోతి వెలుగు ఏపీఎం అమ్మమ్మ గ్రామ సర్పంచులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రణాళికతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం



కొత్తపల్లి: డిసెంబర్ 13 పల్లె వెలుగు పక్కా ప్రణాళికతోనే గ్రామాల అభివ ృద్ధి సాధ్యం అవుతుందని స్టేట్ అబ్జార్వర్ (పంచాయతీ రాజ్ శాఖ)వెంకట రత్నం అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ భవనం నందు ఎంపీడీఓ మేరి అధ్యక్షతన జరిగిన గ్రామాభివ ృద్ధి ప్రణాళిక కార్యక్రమంపై శిక్షణ కార్యక్రమం రెండవ రోజు నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు అభివ ృద్ధి జరగాలంటే గ్రామాల్లో మౌళిక వసతుల కల్పనకు, అభివ ృద్ధి పనులకు అవసరమైన ప్రణాళిక ఎంతో అవసరమన్నారు. ఏక్కడ ఏ అవసరత ఉందో తెలియకపోతే ప్రణాళిక సిద్ధం చేసుకోలేకపోతే గ్రామాల అభివ ృద్ధి కుంటుపడుతుందన్నారు. గ్రామాల అభివ ృద్ధి కావాల్సిన అవసరమైన ప్రణాళికలు అదికారులు, సంబధిత ప్రజాప్రతినిధులతో కలసి తయారు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం పుల్లయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ జూబేద్, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు పాల్గొన్నారు.

## ఆచారాలను వ్యవహారాలను కాపాడుకోవాలి

**డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే**

**ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు**

సిరివెళ్ల. పల్లె వెలుగు మన పూర్వీకులు ఏర్పాటు చేసిన ఆచార వ్యవహారాలను కాపాడుకోవాలని, అందులో ఆరోగ్య సూత్రాలున్నాయని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా, శిరివెళ్ళ మండలం, వెంకటాపురం గ్రామంలో వెలసిన శివాలయం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్క ృతిక కార్యక్రమాలు శుక్రవారం కుంకుమార్చన కార్యక్రమాంతో ముగిశాయి. మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం మహాభారతం భగవద్గీతలపై ఇస్కాన్ ధర్మ ప్రచారకులు నిత్యత ృప్తదాస్ చేసిన ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలి చేసిన భజనలు భక్తులను ఎంతగానో అలరించాయి. స్థానిక అర్చకులు పలుకూరు కిరణ్ కుమార్ శర్మ భక్తులందరిచే సశాస్త్రీయంగా కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహింప చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు గాదె ఎలిగొండా రెడ్డి, స్థానిక సర్పంచ్ కందుల మల్లీశ్వరి, వెంకటలక్ష్మి, రాజేశ్వరి, నర్సమ్మ, సరస్వతమ్మతో పాటు స్థానిక భక్త సమాజం పాల్గొన్నారు.



## స్వర్ణఆంధ్ర కార్యక్రమంలో చైర్మన్ మన్నే సుబ్బారెడ్డి



డోన్, పల్లె వెలుగు డిసెంబర్ :13 శుక్రవారం విజయవాడ, ఇందిరాగాంధీ స్టేడియం నందు స్వర? ఆంధ్ర ఏ 2047 కార్యక్రమంకు హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి. ఈ కార్యక్రమం ఆంధ్ర రాష్ట్రం యొక్క శాశ్వతమైన అభివ ృద్ధికి, సుసంపన్నమైన భవిష్యత్ కు ఈ విప్లవాత్మక ప్రణాళిక దిశానిర్దేశం గురించి కార్యక్రమం జరిగినది.

## కోలుకోలేక సచివాలయ ఉద్యోగి మృతి .



కొత్తపల్లి: డిసెంబర్ 13 పల్లె వెలుగు అనారోగ్యంతో హస్పిటల్ నందు చికిత్సపొందుతూ కోలుకోలేక ఓ సచివాలయ ఉద్యోగి మ ృత్యువాత పడిన ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెలితే కొత్తపల్లి మండల కేంద్రానికి చెందిన తప్పేట నాగరాజు, లలితమ్మలకు ముగ్గురు కొడుకులు. వీరిలో రెండవ కుమారుడు తప్పేట అరుణ్ కుమార్ (25) గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో సచివాలయ ఉద్యోగం పొందాడు. ఆత్మకూరు పట్టణం ఎస్పీజీ పాలెం సచివాలయం-1లో ఇంజనీరింగ్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తూ అక్కడినుండి డిప్టేషన్ పై కుడా కర్నూలుకు వెల్లి విధులు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో గత పదిరోజుల కిందట ఎడమ కాలికి దెబ్బతగిలింది. అదికాస్తా ఎన్నిమందులు వాడిన ఇనొక్షన్ పెరిగి సెప్టిక్ కావడంతో కర్నూలులో ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స కోసం చేరాడు. అక్కడ కాలికి వైద్యులు ఆపరేషన్ కూడా చేశారు. ఆపరేషన్ తర్వాత ఉన్నట్టుండి అరుణ కుమార్ కోమాలోకి వెల్లాడు. అక్కడే చికిత్సపొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మరణించినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ప్రభుత్వం అరుణ్ కుమార్ కుటుంబాన్ని ఆధుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## అండర్ 14 చెస్ కాంపిటీషన్ లో ఘన విజయం సాధించిన శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు.



నంద్యాల ప్రతినిధి :-డిసెంబర్ 14 పల్లె వెలుగు నంద్యాల ఎన్జీవోస్ కాలనీలోని శ్రీ చైతన్య పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న ఆర్ విశ్వసిజేశ్వరావు మరియు జి వెంకట చేతన్ అండర్ 14 చెస్ కాంపిటేషన్ లో విజయం సాధించారు. ఆర్ విశ్వతేజేశ్వరరావు మూడో బహుమతిగా మొమెంటో మరియు మూడు బంగారు పథకాలు సాధించడం జరిగింది. అలాగే జి వెంకట చేతన్ మూడు బంగారు పతకాలు సాధించారు. నిన్నటి దినము అనగా12-12-2024. రామక ృష? టౌన్ హాల్లో జరిగిన చెస్ట్ టోర్నమెంట్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఫిలిం స్టార్ పాల్గొని గెలుపొందిన మా విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ మెంబర్లైన రామక ృష? గారు, రామ సుబ్బారెడ్డి మరియు శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం సురేష్ , ఆర్ ఐ కోటయ్య చౌదరి , చెస్ కాంపిటీషన్ గెలుపొందిన విద్యార్థులను అభినందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మౌలాబి మేడం , డీన్ షాలు పాల్గొనడం జరిగింది

## భూ సమస్యలకు చెక్

కొత్తపల్లి: డిసెంబర్ 13 పల్లె వెలుగు భూ సమస్యలకు చెక్ పెట్టేందుకే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ఉమారాణి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ముసలిమడుగు గ్రామంలో సర్పంచు జమిలాబి ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈసందరరేగా వారు మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులు చేపట్టి గ్రామాలలో ఎక్కడెక్కడ భూ సమస్యలు ఉన్నాయో తెలుసుకొని వాటిని పరిష్కారం చేయడం. జరుగుతుందన్నారు.అందులో భాగంగా 4 మంది రైతుల నుంచి ఎఫ్ లైన్ సమస్యపై ధరఖాస్తు వచ్చాయన్నారు. వెంటనే వాటిని పరిష్కరిస్తామన్నారు. రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



# మోత్కూరులో రెవెన్యూ సదస్సు




**వెలుగోడు డిసెంబర్ 13 పల్లె వెలుగు** వెలుగోడు మండల పరిధిలోని మోత్కూరు గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. శుక్రవారం ఈ రెవెన్యూ సదస్సులో తహాశీల్దార్ శ్రీనివాసులు గౌడ్, డిప్యూటీ తహాశీల్దార్ చంద్రశేఖర్, డి ఎఫ్ ఓ. నాగమల్లేశ్వరి, ఎండోమెంట్ ఈవో- మండల ఇంచార్జ్ స్వర?ముఖి, బండి ఆత్మకూరు సబ్ రిజిస్టర్ ఆదినారాయణ, రెవిన్ ఇన్స్పెక్టర్ వెంకటరామిరెడ్డి, మండల సర్వేయర్ ఉపేంద్ర రైతుల నుండి వచ్చిన అర్జీలను పరిశీలించారు.

## జిల్లా అధ్యక్షుడిగా ఉపేంద్ర



**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 13. పల్లె వెలుగు :** నంద్యాల జిల్లా శ్రీ పొట్టి శ్రీరాములు పవిత్ర స్మూతి హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడిగా సేగు ఉపేంద్రను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికైయారు. ఈ సందరరేగా స్థాని కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఆర్యవైశ్యులపై దాడులను ఎదుర్కోవడానికి తన వంతు పోరాటం చేస్తానన్నారు. ఆర్యవైశ్యులు ఏవైనా సమస్యలు ఉంటే తమ ద ృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కరించడానికిపరిరక్షణ సమితి ముందు ఉంటుందని అ న్నారు. జిల్లాలోని ఆర్యవైశ్యులు అన్ని పార్టీలకతీతంగా ఏకంగా ఉండి,ఐకమత్యంగా మెలగాలని కోరారు. రాష్ట్ర శ్రీ పొట్టిశ్రీ రాములు పవిత్ర స్మూతి హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకుడు గుడివాడ వేణుగోపాల్ కు ఆయన క ృతజ్ఞతలు తెలిపారు. ఈ సందరరేగా ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలోసముద్రాలపాండురంగయ్య , సుధాకర్ భద్రశెట్టిరవి అమరేశ్ సురేష్ సుధాకర్ భారతకుమార్ శివనంద కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# వెలుగోడు లో సామాజిక తనిఖీ ప్రజావేదిక



**వెలుగోడు డిసెంబర్ 13 పల్లె వెలుగు** వెలుగోడులో 2023 – 24 ఆర్థిక సంవత్సరం ఉపాధి హామీ పథకం 18వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమానికి ప్రాజెక్టు డైరెక్టర్ జనార్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. శుక్రవారం ఈ సామాజిక తనిఖీలో మేటీలు, కూలీలు, గ్రామ ప్రజలతో చర్చించారు. అందులో భాగంగానే రూ. 65,230 లు 8 గ్రామ పంచాయతీలలో ఏవైనా పొరపాటుగా నమోదు అయినటువంటి సొమ్మును రికవరీ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.పి.వో బాలాజీ నాయక్, ఏపిడి అన్వరా బేగం, ఏడిఓ సీభారాణి, ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి, పిఆర్ఎఇ శ్రీనివాసులు, ఏపీవో మల్లికార్జున, హౌసింగ్ ఎ ఇ శ్రీను, ఇంజనీర్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఐదు కులాల చేర్పు పై కూటమి ప్రభుత్వం పునరాలోచించాలి,

## బీసీ సంఘం నాయకులు,

**ఆత్మకూరు డిసెంబర్13 పల్లె వెలుగు** ఓబిసి రిజర్వేషన్ కోట పెంచకుండా ఐదు కులాలను ఓబీసీలో చేర్చాలని ప్రతిపాదనలపై కూటమి ప్రభుత్వం పునరాలోచించి కోట పెంచిన తర్వాత ఐదు కులాలను చేర్చాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు రామక ృష? ప్రధాన కార్యదర్శి బాలస్వామి యాదవ్ రాష్ట్ర కార్యదర్శి రఘురాముడు యాదవులు ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు వీరన్నలు ప్రభుత్వాన్ని కోరారు, శుక్రవారం స్థానిక మార్కెట్ యార్డులో బీసీ సంఘం నాయకులు సమావేశాన్ని నిర్వహించారు, ఈ సందరరేగా వారు మాట్లాడుతూ జనాభా ద మాషా ప్రకారం ఓబీసీలకు రిజర్వేషన్లను కల్పించడం లేదని బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించాలని ఎన్నో ఏళ్ల నుంచి కోరుతున్న పట్టించుకోవడం లేదన్నారు, మండల కమిషన్ చేసిన 40 డిమాండ్లను 40 సంవత్సరాలు అవుతున్న ఏ ప్రభుత్వం పట్టించుకున్న దాఖలాలు లేవని విమర్శించారు, ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ల వల్ల బీసీలు తీవ్రంగా నష్టపోతున్నారని రిజర్వేషన్ కోట పెంచిన తర్వాత ఓబీసీ జాబితాలో చేర్చితే బీసీలకు న్యాయం చేసిన వారవుతారని అన్నారు, బీసీలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చి బీసీల సంక్షేమ అభివ ృద్ధి కూటమి ప్రభుత్వం క ృషి చేయాలని కోరారు, బీసీల హక్కుల రిజర్వేషన్ల పెంపు కోసం బీసీ సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు



చేస్తామని పోరాటాలకు ప్రతి బీసీ సిద్ధం కావాలన్నారు, ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు,

# జంబులమ్మ కాలనీ లో సీసీ రోడ్లకు 35 లక్షలు మంజూరు.



**బేతంచెర్ల డిసెంబర్ 13 పల్లె వెలుగు** బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామ. లోగల జంబులమ్మ కాలనీ లో కొత్తగా సీసీ రోడ్ల నిర్మాణం కొరకు 35 లక్షల రూపాయలు మంజూరయ్యాయని బేతంచెర్ల మండల టిడిపి కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య శుక్రవారం తెలిపారు. ఈ కాలనీలో మంజూరైన సీసీ రోడ్లను నాణ్యతా ప్రమాణాలతో నిర్మించాలని అన్నారు. అలాగే త్వరితగతిన రోడ్ల పనులు ప్రారంభించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్, నంద్యాల జిల్లా టిడిపి ఎస్సి సెల్ అధికార ప్రతినిధి లొడ్డ శేఖర్, బేతంచెర్ల వార్డు కౌన్సిలర్ రామాంజనేయులు( అంజి )శివ నారాయణ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సాక్షి రిపోర్టర్ లపై దాడికి పాల్పడిన కూటమి నేతలపై చర్యలు తీసుకోవాలి

## కల్లూరు తహసీల్దార్ కు వినతిపత్రం అందచేత

**కల్లూరు పల్లె వెలుగు** కడప జిల్లా,పులివెందుల నియోజకవర్గం,వేముల మండలంలో సాగునీటి ఎన్నికల కార్యక్రమంలో భాగంగా కవరేజ్ కు వెళ్లిన సాక్షి టీవీ రిపోర్టర్ శ్రీనివాస్,సాక్షి పత్రిక కెమెరామెన్ రాము, రాజారెడ్డిలపై దాడికి పాల్పడిన ఎన్ డిఎ కూటమి నేతలపై చర్యలు తీసుకోవాలని కర్నూలు జిల్లా,కల్లూరు మండలం జర్నలిస్ట్ ల శుక్రవారం కల్లూరు తహసీల్దార్ కె. ఆంజనేయులుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ లు పురుషోత్తం, శ్యామ్,బి.వై.శ్రీనివాసులు,విజయ్ కుమార్,దేవరాజు,నాగరాజు,శ్రీనివాసులు,ఆర్.బి. శ్రీనివాసులు మాట్లాడుతూ వార్తలు కవరేజ్ కు వెళ్లిన రిపోర్టర్ లపై దాడిచేయడం హేయమైన చర్య అన్నారు. ఈ దాడిని జర్నలిస్ట్ లు పూర్తిగాఖండిస్తున్నట్లుపేర్కొన్నారు. సాక్షి రిపోర్టర్ లపై దాడికి పాల్పడిన కూటమి నేతలపై కఠినచర్యలు



తీదుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమంను తీవ్రతరం చేస్తామని వారు తెలిపారు.

# ఆందోళన చెందకండి

## -డాక్టరు సింధుజ



**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 13. పల్లె వెలుగు** నంద్యాల జిల్లా గడివేముల సమీపంలో ఉన్న జేఎస్ డబుల్యూ

సిమెంట్ సంస్థలో శాంతిరామ్ జనరల్ హాస్పిటల్ మరియు మెడికల్ కాలేజ్ వారు నందు ప్రముఖ మానసిక వ్యాధుల వైద్యురాలు డాక్టర్ ఓంకారం సింధుజ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జేఎస్ డబుల్యూ సిమెంట్ యూనిట్ హెడ్ నవనీత్ చౌహాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

మీ ఉద్యోగ స్థలంలో మానసిక ఆరోగ్యాన్ని ప్రాధాన్యం ఇవ్వండి". మానసిక ఆరోగ్యానికి అవగాహన పెంచడం, ఉద్యోగుల సంక్షేమాన్ని ప్రోత్సహించడం చాలా అవసరమని డాక్టర్ ఓంకారం సింధుజ తెలిపారు. ఉద్యోగ స్థలాల్లో ఆందోళన, నిరుత్సాహం వంటి సమస్యలు అనేక మంది ఉద్యోగులను ప్రభావితం చేస్తున్నాయి. ఉద్యోగ స్థలంలో మానసిక ఆరోగ్యానికి సంబంధించి ఆందోళన చెందకండి. ఆందోళన, డిప్రెషన్ వంటి సమస్యలను పక్కన పెట్టడం కాదు, వాటిని గుర్తించడం ముఖ్యం. మానసిక ఆరోగ్య సేవలు అందుబాటులో ఉన్నాయనే విషయాన్ని గుర్తించాలని డాక్టర్ సింధుజ తెలిపారు. మీరు ఏ స్థితిలో ఉన్నా, మీ మానసిక ఆరోగ్యం అత్యంత ప్రాధాన్యతగా ఇవ్వండి. ఈ కార్యక్రమంలో పి ఆర్ ఓ లు డి కిషోర్ బాబు వైవి రమణ లు పాల్గొన్నారు.



# మీడియా స్వేచ్ఛను హరించడం అన్యాయం

## రెవెన్యూ కార్యాలయం వద్ద ఏపీయూడబ్ల్యూజే నందికొట్కూర్ ఆధ్వర్యంలో నిరసన

**నందికొట్కూర్ డిసెంబర్ 13 పల్లె వెలుగు**

మీడియా స్వేఛ ేను హరించడం అన్యాయం అని ఏపీయూడబ్ల్యూజే నందికొట్కూరు నియోజకవర్గం అధ్యక్షులు నగేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం నందికొట్కూరు పట్టణంలో ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో రెవెన్యూ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ కడప జిల్లాలోని వేముల మండలంలో సాగునీటి సంఘం ఎన్నికలను కవర్ చేయడానికి వెళ్ళిన సాక్షి మీడియా ప్రతినిధులపై అక్కడి అధికార పార్టీ నాయకులు దాడులకు పాల్పడి గాయపరచడం బాధాకరమన్నారు. విధుల నిర్వహణలో ఉన్న జర్నలిస్టులపై దాడులు చేయడానికి ఖండిస్తున్నట్లు తెలిపారు. ఇది పత్రికా స్వేఛ ేభావ ప్రకటనపై జరిగిన దాడిగా పరిగణిస్తున్నట్లు ఆరోపించారు. ఇలాంటి దాడులను ప్రోత్సహించకూడదని చెప్పారు. నిందితులు ఎంతటి వారైనా కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు.

దాడికి పాల్పడ్డ వ్యక్తులపై హత్యాయత్నం కింద కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యతను ప్రభుత్వం పోలీసు యంత్రాంగం తీసుకోవాలన్నారు. అనంతరం తహసిల్దార్ శ్రీనివాసులకు వినతి పత్రం అందజేశారు. ఆయన



మాట్లాడుతూ డిమాండ్లను ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూర్ ఏపీయూడబ్ల్యూజే నాయకులు చంద్రశేఖర్, నరేష్,పగడం గోపి,జయరాజు,ఆంజనేయులు, ప్రేమ్ కుమార్, ప్రదీప్, రాజా, స్వామన్న, ఖలీల్ స్వాములు, కమ్యూనిస్టు పార్టీ నాయకులు రఘురాం మూర్తి, వెంకటేశ్వర్లు, బిబి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గిత్త,టీడీపీ నేత మండ్రా దంపతులను కలిసిన ఎస్సి సేల్ నాయకులు

**నందికొట్కూరు డిసెంబర్ 13 పల్లె వెలుగు** మండల పరిధిలో ని అల్లూరు గ్రామం లో శుక్రవారం నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇంచార్జ్ శివానంద రెడ్డి, మండ్రా ఉమాదేవి, ఎమ్మెల్యే గిత్త జయసూర్య లను పట్టణ ఎస్సి సేల్ పట్టణ అధ్యక్షులు నిమ్మకాయలరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లెద్దుల రాజన్న, ప్రవీణ్ రగడ ఆధ్వర్యంలో ఏబీఎన్ పాలెం ఇందిరా నగర్ యూత్ సభ్యులు కలిసారు. ఈ సందర్భంగా ఎస్సి సేల్ నాయకులు యాత్ సభ్యులతో కలసి టిడిపి నేత మాండ్ర దంపతులను, ఎమ్మెల్యే గిత్త జయ సూర్యను పూలమాలలు వేసి సన్మానించారు. ఈ



కార్యక్రమంలో ఏబీయం పాలెం ఇందిరా నగర్ యూత్ పాల్గొన్నారు.

# నందీశ్వరస్వామివారికి విశేషపూజలు





**శ్రీశైలం డిసెంబర్ 13 పల్లె వెలుగు** త్రయోదశి సందరరేగా నందీశ్వరస్వామి వారికి పరోక్షసేవగా విశేషార్చన జరిపించబడుతుంది.

ప్రతి మంగళవారం రోజున మరియు త్రయోదశిరోజులలో దేవస్థానసేవగా (సర్కారీ సేవగా) ౹ కైంకర్యం జరిపించబడుతోంది.

అయితే ప్రతి నెలలోకూడా త్రయోదశి రోజులలో అనగా శుద్ధ త్రయోదశి మరియు బహుళ త్రయోదశి రోజులలో భక్తులు నందీశ్వరస్వామివారి పూజను పరోక్షసేవగా జరిపించుకునే అవకాశం కూడా కల్పించబడింది.

కాగా ఈ రోజు మొత్తం 23 మంది భక్తులు పరోక్షసేవగా ఈ నందీశ్వరస్వామి విశేషపూజను జరిపించుకుంటున్నారు.

నిర్వహించబడుతున్న పరోక్షసేవలో తెలుగురాష్ట్రాల నుంచే కాకుండా కరా?టక, తమిళనాడు, పశ్చిమబెంగాల్ తదితర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు ఈ విశేషపూజను నిర్వహించుకుంటున్నారు.

ఈ పూజాదికాలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతి పూజజరిపించబడుతుంది.

ఆ తరువాత సందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామ ృతాలతోనూ, పలు ఫలోదకాలతోనూ హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువరో?దకం మరియు మల్లికాగుండంలోని శు ద్ధజలంతో అభిషేకం నిర్వహించనున్నారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించడం జరుగుతుంది.

పురుషసూక్తం, వ ృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలు జరిపించబడుతాయి. తరువాత నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామివారికి సమర్పిస్తారు. చివరగా స్వామివారికి నివేదన సమర్పించబడుతుంది.

కాగా త్రయోదశి రోజున జరిపించబడే నందీశ్వరస్వామివారి పరోక్షసేవకు భక్తులు ఆన్లైన్ ద్వారా రూ.1,116/–లను సేవారుసుముగా చెల్లించాల్సి ఉంటుంది.

## భూ సమస్యల కొరకు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

**తహసిల్దార్ బి.శ్రీనివాసులు.**



**నందికొట్కూరు డిసెంబర్ 13 పల్లె వెలుగు** రైతుల భూ వివాదాల, సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, ఈ సదస్సుల్లో రైతుల నుంచి వచ్చిన సమస్యలను స్వీకరించి పరిష్కరిస్తామని, రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహశిల్దార్ బి.శ్రీనివాసులు తెలియజేశారు. శుక్రవారం పట్టణంలోని నందికొట్కూరు గ్రామంలో గ్రామంలో మండల తహసిల్దార్ శ్రీనివాసులు అధ్యక్షతన రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందరరేగా తహసిల్దార్ బి శ్రీనివాసులు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. అనంతరం ప్రజల నుంచి వచ్చిన పలు సమస్యలపై అర్జీ ల రూపంలో స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సత్యనారాయణ, మండల్ సర్వేర్ త్యాగరాజు, డి ఐ ఉమాపతి, వీఆర్వోస్ వెంకటేశ్వర్లు, నరసింహులు, స్వాములు, ఆనంద్, సుజాత, శ్రీనివాసులు, వెంకటరమణ, మరియు విలేజ్ సర్వేయర్స్ శివక ృష? మరియు రైతులు పాల్గొన్నారు.

## నంద్యాల జిల్లా కేంద్రంలో కేంద్రీయ విద్యాలయం కోసం కృషి.

**- ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**



**నంద్యాల జిల్లా బ్యూరో డిసెంబర్ 14 పల్లె వెలుగు** నంద్యాల జిల్లా కేంద్రంలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు క ృషి చేస్తున్నామని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి శు క్రవారం తెలిపారు.నంద్యాల జిల్లా కేంద్రంలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు పరిశీలిస్తున్నామని కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ (పాఠశాల విద్య, అక్షరాస్యత విభాగం ) తెలిపిందని ఎంపీ శబరి చెప్పారు. నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి ఆంధ్రప్రదేశ్ లోని జిల్లా కేంద్రం నంద్యాలలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వంకు విన్నవించారని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా జిల్లా కేంద్రం నంద్యాల పట్టణంలో కొత్తగా కేంద్రీయ విద్యాలయం ప్రారంభించేందుకు కేంద్ర ప్రభుత్వంకు ప్రతిపాధన పంపిందని, ఈ రెండు ప్రతిపాదనల అవసరమైన ఆమోదం కోసం కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉందని కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖ తమకు సమాచారం ఇచ్చినట్లు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు.

## బాల్య వివాహలను అరికట్టెందుకే

# కిశోరి వికాసం శిక్షణ తరగతులు




**పాములపాడు డిసెంబర్ 13 పల్లె వెలుగు** –న పాములపాడులోని, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మండలంలోని అన్నీ ప్రభుత్వ శాఖల అధికారులు మరియు మండలలోని, అన్నీ గ్రామాల సర్పంచులకు మరియు సచివాలయ సిబ్బందికి, పంచాయితీ కార్యదర్శులు, అన్నీ సచివాలయాల ఏఎన్ఎంలు లకు, గ్రామ అభివ ృద్ధి, ప్రణాళికలపై మరియు కిశోరి వికాసం శిక్షణ కార్యక్రమం మూడు రోజులు నిర్వహించారు. ఈరోజు మూడవ రోజు శిక్షణకు ముఖ్య అతిధిగా స్పెషల్ ఆఫీసర్ అడ్వైజర్.వెంకటరత్నం వచ్చారు.

ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ, గ్రామ అభివ ృద్ధిలో అన్నీ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులతో సమన్వయంగా వ్యవహరించి గ్రామంలో చేపట్టవలసిన పనులు అభివ ృద్ధికి పాటుపడాలన్నారు. ఈ సందరరేగా ఎంపీడీఓ–ఎన్. చంద్రశేఖర్ మాట్లాడుతూ మండల స్థాయిలో కిశోర వికాసం మరియు బాల్య వివాహల వల్ల జరిగే అర్థాలపై మరింత అవగాహన పెంచాలన్నారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్.నాగలక్ష్మి దేవి మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టడానికె కిశోరి వికాసం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలియజేసారు. అందులో భాగంగా బాల్యవివాహాలు చేయడం వలన, చిన్న వయసులో గరాధారణ రావడం వలన, ప్రజల్లో అవగాహన రాహిత్యం, ఆర్థిక పరిస్థితులు అంతంత మాత్రం, చదువు భారం అన్న భావన తల్లిదండ్రులలో, ఉండటం వంటి కారణాలతో, ఈ వివాహాలు అధికంగా సాగుతున్నాయి. దీంతో చదువుతో బంగారు భవిష్యత్తుకు బాటలు పడాల్సిన వయసులో, బాలికల మెడలో పుస్తెలతాడులు పడుతూ కుటుంబ వ్యవస్థలోకి రావాల్సి వస్తోంది అని చెప్పారు. అలాంటి వారిలో 19 ఏళ్లలోపే ఎక్కువమంది గరరే దాల్చురన్నారు. దీంతో అనేక శారీరక,మానసిక సమస్యలు వస్తున్నాయన్నారు. పౌష్టికాహార లోపం, రక్తహీనత చోటుచేసుకోని, తక్కువ వయసులోనే మరణాలు సంభవించడం, దీరకాలం అనారోగ్య సమస్యలతో అల్లాడటం సర్వసాధారమైందన్నారు. బాల్యవివాహాల నిరోదానికి, ప్రభుత్వం చట్టాలు చేసిన, పెద్దగా అరికట్టలేకపోతున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలు గురించి తల్లిదండ్రులకు పూర్తి అవగాహన కల్పించాలని మండల వైద్యాధికారిని ఇ.వి.నాగలక్ష్మి దేవి సూచనలు, సలహాలు తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమం లో హెల్త్ ఎడ్యుకేటర్ మల్లికార్జున మాట్లాడుతూ బాల్య వివాహాలపై అంగన్వాడి వర్కర్లు, విస్త ృతంగా అవగాహన కల్పించాలని, తద్వారా బాల్యవివాహాలు తగ్గుతాయి అన్నారు. ఈ అంశంతో పాటు టీనేజ్ ప్రెగ్నెన్సీలతో మాతా శిశు మరణాలు జరిగే అవకాశాలు ఎక్కువగా అవుతాయని తెలియజేసారు. కిశోర వికాసం లింగ నిష్పత్తి సంబంధిత అంశాలపై బాలల పరిరక్షణ కమిటీ అప్రమత్తంగా ఉండాలని చదువు మానేసే అవకాశం ఉన్న బాలలు బాల్య వివాహాలు జరిగే ఆస్కారం ఉన్న కుటుంబాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. బడి మానేసిన పిల్లలను గుర్తించి, వారిని తిరిగి పాఠశాలలో చేర్పించాలన్నారు. బాల్యవివాహాలతో కలిగే అనర్థాలను తల్లిదండ్రులకు అర్థమయ్యేలా చెప్పి. వారిలో మార్పు తీసుకురావాలని, పిల్లల జనన నమోదు పక్కాగా జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేంపెంట గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ,వెలుగు ఏపీఎం- ఉమామహేశ్వరి, అంగన్వాడీ టీచర్స్ శివలక్ష్మి, నాగమణి, నాగమద్దమ్మ, మహిళా పోలీసులు, సచివాలయ వెలారే కార్యదర్శులు, ఇంజనీరింగ్ కార్యదర్శులు, గ్రామ కార్యదర్శిలు నాగశేషులు, క ృష?ప్రియ, తదితరులు పాల్గొని, కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి,

**తహశీల్దార్ రత్న రాధిక,**



**ఆత్మకూరు డిసెంబర్ 13 పల్లె వెలుగు ,** భూ సమస్యల పరిష్కారం కోసం మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్వహించే రెవెన్యూ సదస్సులను ప్రజలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ రత్న రాధిక అన్నారు శుక్రవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో రెవెన్యూ సదస్సులను నిర్వహించారు, ఈ సదస్సులో రాస్తాకు సంబంధించి 1,దరఖాస్తు వివిధ భూ సమస్యలకు సంబంధించి 14,దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు, ఈ సందరరేగా తహశీల్దార్ రత్న రాధిక మాట్లాడుతూ రైతులకు సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఆయా గ్రామాలకు చెందిన రైతుల ప్రజా భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం రెవిన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టిందని అన్నారు, ఆయా గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించినప్పుడు భూ సమస్యలు ఏమైనా ఉంటే వాటిని పరిష్కరించుకోవాలని అన్నారు, ఈ సందరరేలో డిప్యూటీ తహశీల్దార్ ఆంజనేయులు మండల సర్వే రాజశేఖర్, వీఆర్వోలు సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు,

## పట్టణంలో ఎమ్మార్పీఎస్ కార్యాలయం ప్రారంభం.



**నందికొట్కూరు డిసెంబర్ 13 పల్లె వెలుగు** నందికొట్కూరు పట్టణంలోని స్థానిక రబ్బానీ కాంప్లెక్స్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ కార్యాలయాన్ని ఎమ్మార్పీఎస్ మరియు ఎమ్మెస్ పి జిల్లా అధికార ప్రతినిధి కోట ప్రభాకర్ మాదిగ ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసే ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సుప్రీంకోర్టు దుర్వాసన వచ్చిన ఎస్సీ వర్గీకరణ తీర్పు రాష్ట్ర ప్రభుత్వాలు స్వాగతించి అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉందని, తప్పక ఎస్సీలలో ఏబిసిడి వర్గీకరణ అమలు చేయాలని కోటా ప్రభాకర్ మాదిగ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కాటే పోగు జాన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ తాలూకా సీనియర్ నాయకులు నాగరాజు మాదిగ, నాగటూర్ సుధాకర్ మాదిగ,సురేష్ మాదిగ, డాక్టర్ వినోద్, తిరుపాల్ మాదిగ, పరిమళ రాజు మాదిగ, శ్రీనివాసులు మాదిగ, బొల్లవరం వెంకటేష్ మాదిగ, శివప్రసాద్ మాదిగ, శేషన్న మాదిగ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కే.సి. కెనాల్ లో సంచరిస్తున్న మొసలిని రెండు రోజుల్లో పట్టుకుంటాం

**-ఎం.ఏ.ఖాన్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ -:**



**పాములపాడు డిసెంబర్ 13 పల్లె వెలుగు ,:**–పాములపాడు మండలంలోని, బానకచెర్ల గ్రామం దగ్గర ఉన్న నిప్పుల వాగుపైన కేసీ కెనాల్ లో సంచరిస్తున్న మొసలిని రెండు రోజులు పరిశీలించి పట్టుకుంటామని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎం.ఏ.ఖాన్ తెలియజేశారు.



ఈరోజు కేసి.కెనాల్లో మొసలి సంచరిస్తున్న ప్రాంతాన్ని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎం.ఏ.ఖాన్ ఆధ్వర్యంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్– ఎం.సుజాత, ఫారెస్ట్ రెస్క్యూటివ్ ఆఫీసర్– సాహెబ్ పీరా, వారి సిబ్బందితో కలిసి వచ్చి, పరిశీలించారు. ఈ సందరరేగా ఫారెస్ట్ అధికారులు మాట్లాడుతూ కేసి.కెనాల్ లో మొసలి ఉన్న ప్రాంతంలో దాని కదలికలను పరిశీలించడానికి, ఇద్దరు సిబ్బందిని నియమించామని, అనువైన సమయం చూసి పట్టుకుంటామని తెలియజేశారు. ఎవరు కూడా కేసీ.కెనాల్ నీళ్లలోకి దిగకుండా జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సిబ్బంది వెంకటేశ్వర్లు, రాము, భూపాల్, రవి, తదితర సిబ్బంది, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మా తల్లిదండ్రుల ఆశయాలను నెరవేరుస్తాం  భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి





**16న శోభా నాగిరెడ్డి జయంతి వేడుకలు క్రికెట్ టోర్నీ మెంట్, సూపర్ సిక్స్ టెన్నిస్ బాల్ పోటీలు టిడిపి యువనాయకులు భూమా జగత్ రెడ్డి**

ఆళ్లగడ్డ  ప్రతినిధి డిసెంబర్ 13,పల్లె వెలుగు

క్రిడల పట్ల మాతల్లి దండ్రులు భూమా శోభా నాగిరెడ్డి, భూమా నాగిరెడ్డి లకు చాలా ఆసక్తి వుండేదని, క్రీడాకారుల కోసం పట్టణం లో భూమా బాలిరెడ్డి ఇండోర్ స్టేడియం నిర్మించారని, క్రీడాలలో రాణించే వారికి ప్రోత్సహం అందిస్తూ మా తల్లి దండ్రుల ఆశయాలను నెరవేరుస్తామని టిడిపి యువనాయకులు భూమా జగత్ రెడ్డి తెలిపారు. ఈ నెల 16న మాజీ ఎమ్మెల్యే దివంగత భూమా శోభా నాగిరెడ్డి జయంతి సందర్భంగా శుక్రవారం ఆళ్లగడ్డ పట్టణం లోని ఎద్దుల పాపమ్మ క్రీడ మైదానంలో సూపర్ సిక్స్ టెన్నిస్ బాల్, క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం భూమా శోభా నాగిరెడ్డి జయంతికి క్రీడా పోటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. క్రీడల్లో ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరికి భూమా కుటుంబం ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. ఆళ్లగడ్డ నియోజకవరంగం లో క్రీడల్లో రాణించే ప్రతి ఒక్కరికి తగిన ప్రోత్సాహం అందిస్తామని ఆయన తెలిపారు. ఈ క్రిడల పోటీలలో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎస్ వి ప్రసాద్ రెడ్డి అనంత డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ అనంతరామ సుబ్బారెడ్డి బీరువాల భాస్కర్, శ్రీనివాస్ రెడ్డి ,ఆచారి, దేవదానం, నాయుడు పి ఈ టి వెంకటరమణ

## నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాల పై స్పెషల్ డ్రైవ్ చేపట్టిన...





**కర్నూల్ ట్రాఫిక్ పోలీసులు.**
**నెంబర్ ప్లేట్ లేని 96 వాహనాలను గుర్తించి జరిమానా విధించిన కర్నూల్ ట్రాఫిక్ పోలీసులు**
**ప్రజలు రహదారి భద్రత నియమాలు పాటించాలి.**

కర్నూలు పల్లె వెలుగు  బ్యూరో.....కర్నూలు జిల్లా ఎస్పీ  బిందు మాధవ్ ఐపియస్  ఆదేశాల మేరకు కర్నూల్ పట్టణ డిఎస్పి బాబు ప్రసాద్ ఆద్వర్యం లో కర్నూల్ ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్ ,ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఆర్ ఎస్ ఐ హుస్సేన్ మరియు సిబ్బంది తో కలిసి కర్నూల్  పట్టణం, సి క్యాంపు కర్నూల్  ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ దగ్గర నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో 96 నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలను గుర్తించారు.

మోటార్ వాహనాల చట్టం ప్రకారం వారికి జరిమాన విధించడం జరిగింది.

వాహన యజమానులు వారి వాహనాల నెంబర్ ప్లేట్లు తీసుకొని వచ్చి వారి వారి వాహనాలకు అమర్చిన తర్వాత వారికి ట్రాఫిక్ నిబంధనలపై కౌన్సిలింగ్ చేసి వాహనాలు ఇవ్వడం జరిగింది.

నంబర్ ప్లేట్స్ లేకుండా వెళ్తున్న వాహనాలను ఆపి చట్టరీత్యా చర్యలు  తీసుకుంటున్నారు.

ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ప్రజలు తమ వాహనాలకు నంబర్ ప్లేట్స్ ఉండాలని, వాహనం నెంబర్ స్పష్టంగా కనిపించే విధంగా నెంబర్ ప్లేట్ ఏర్పాటు చేసుకోవాలని తెలియజేసారు.ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లఘి%శీ%చరాదని  కర్నూల్ ట్రాఫిక్ పోలీసు వారికి ప్రజలు సహకరించగలరని విజ్ఞప్తి చేశారు.

## మహానందీశ్వర స్వామివారి హుండీ ఆదాయం రూ.59.49 లక్షలు



మహానంది డిసెంబర్ 13 (నంది పత్రిక):- మహానంది క్షేత్రంలో భక్తులు సమర్పించిన హుండీ కానుకల లెక్కింపు ద్వారా శ్రీ మహానందీశ్వర స్వామివారికి రూ.59,49,355 ఆదాయం వచ్చినట్లు ఈవో ఎన్.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ స్వామీ,అమ్మవార్ల  ఆలయంతో పాటు ఉభయ దేవాలయాలు హుండీ లెక్కింపు నిర్వహించగా 43 రోజులకు హుండీ కానుకల ద్వారా రూ.57,94,430



అన్నప్రసాదం ద్వారా రూ.1,26,829

గో సంరక్షణ ద్వారా రూ.28,096 ఆదాయం వచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో నంద్యాల డివిజన్ ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ హరిచంద్ర రెడ్డి,దేవస్థాన ఏఈఓ వై.మధు,పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి,టెంపుల్ ఇన్స్పెక్టర్లు,ఆలయ అర్చకులు,సిబ్బంది,ఏజెన్సీ వర్కర్స్, వివిధ జిల్లాల నుండి విచ్చేసిన శ్రీ బాలాజీ సేవా ట్రస్ట్,తిరుమల బాలాజీ సేవా సమితి,భ్రమరాంబిక సేవా సమితి సేవకులు పాల్గొన్నారు.

## పెనుకొండ బాబయ్య దర్గాకు చాదర్ సమర్పించిన మంత్రి సవిత







అనంతపురం చీఫ్ బ్యూరో డిసెంబర్ 13 నంది పత్రిక

పెనుకొండ పట్టణంలో బాబయ్య ఉరుసు మహెూత్సవం ఘనంగా జరిగిందిపెనుకొండ బాబాఫక్రోద్దీన్ 752 వ గంధం మహెూత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం తరుపున సాధర్ను మంత్రి సవితకలిసి దర్గాకు వచ్చిన రాష్ట్ర మైనారిటీ సలహదారుడు షరీఫ్ మంత్రి సవితకు పూల మాల వేసి ఘనంగ స్వాగతం పలికిన బాబాయ్యస్వామి దర్గా పీఠాధిపతి తాజ్ బాబా అడుగడుగున మంత్రి సవితకు ముస్లింమైనారీటీలు,ఫకీర్లు,తేదేపా,జనసేన%ు% బీజేపి నాయకులు ఘన స్వాగతం పలికారు ఈ సందరరేగా మంత్రి మాట్లాడుతూ పెనుగొండ బాబా ఫక్రుద్దీన్ 752వ గంధం మహెూత్సవ పుణ్య కార్యక్రమానికి రావడం సంతోషకరమన్నారు అలాగే ప్రభుత్వం తరఫున దర్గాకు చాదర్ సమర్పించడం పూర్వజన్మ సుకృతం అన్నారు ఇలాంటి మహెూత్సవ కార్యక్రమాలు ఘనంగా జరుపుతున్నందుకు





దర్గా నిర్వాహకులు అందర్నీ ఆమె అభినందించారు

అనంతపురం చీఫ్ బ్యూరో డిసెంబర్ 13 నంది పత్రిక

పెనుకొండ పట్టణంలో బాబయ్య ఉరుసు మహెూత్సవం ఘనంగా జరిగిందిపెనుకొండ బాబాఫక్రోద్దీన్ 752 వ గంధం మహెూత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం తరుపున సాధర్ను మంత్రి సవితకలిసి దర్గాకు వచ్చిన రాష్ట్ర మైనారిటీ సలహదారుడు షరీఫ్ మంత్రి సవితకు పూల మాల వేసి ఘనంగ స్వాగతం పలికిన బాబాయ్యస్వామి దర్గా పీఠాధిపతి తాజ్ బాబా అడుగడుగున మంత్రి సవితకు ముస్లింమైనారీటీలు,ఫకీర్లు,తేదేపా,జనసేన%ు% బీజేపి నాయకులు ఘన స్వాగతం పలికారు ఈ సందరరేగా మంత్రి మాట్లాడుతూ పెనుగొండ బాబా ఫక్రుద్దీన్ 752వ గంధం మహెూత్సవ పుణ్య కార్యక్రమానికి రావడం సంతోషకరమన్నారు అలాగే ప్రభుత్వం తరఫున దర్గాకు చాదర్ సమర్పించడం పూర్వజన్మ సుకృతం అన్నారు ఇలాంటి మహెూత్సవ కార్యక్రమాలు ఘనంగా జరుపుతున్నందుకు దర్గా నిర్వాహకులు అందర్నీ ఆమె అభినందించారు



Editer :M Mahesh Babu,  Sai Aishwaryam Apartment,Near Bharatha Matha Temple  B block,Flat no 105, Tekke,Nandyal-  (Dist)APPin.code:518501  Cell No:  9849499960  9059696959

# వైయస్సార్ పార్టీ ఆధ్వర్యంలో అన్నదాతకు అండగా.... భారీ ర్యాలీ.... కదం తొక్కిన రైతన్నలు





**- టిడిపి ప్రభుత్వంలో దగా పడిన రైతన్నలకు అండగా వైఎస్ఆర్సిపి**

**- పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలి**

**- రైతు వ్యతిరేక ప్రభుత్వానికి అన్నదాతలు బుద్ధి చెప్పాలి .**

**- ఉచిత పంటల బీమా పథకాన్ని అమలు చేయాలి.**

**- పంట నష్ట రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి."**

**నంద్యాల జిల్లా బ్యూరో :-డిసెంబర్ 14పల్లె వెలుగు** ఎంవైఎస్ఆర్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్ పార్టీ ఆధ్వర్యంలో అన్ని జిల్లా కేంద్రాలలో అన్నదాతకు అండగా వైఎస్ఆర్సిపి అనే భారీ ర్యాలీ కార్యక్రమాన్ని నంద్యాల జిల్లా కేంద్రంలో నంద్యాల జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, మాజీ ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కాటసాని రామిరెడ్డి, శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, శిల్పా చక్రపాణి రెడ్డి, గంగుల బీజేంద్రా రెడ్డి, నందికొట్కూర్ నియోజకవర్గ ఇన్చార్జి డా.సుధీర్, జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ పి పి నాగిరెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, ప్రజా ప్రతినిధులు, రైతు సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నూనెపల్లె ఉదయానంద హోటల్ నుండి భారీ ర్యాలీగా తరలి వెళ్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ విషు? చరణ్ కు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వం రైతులకు అండగా నిలవాలని, పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను కల్పించాలని పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని వైఎస్ఆర్సిపి నాయకులు అందజేశారు.

అనంతరం వై ఎస్ ఆర్ సి పి నంద్యాల జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, మాజీ మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, బుగ్గన రాజేంద్రనాథరెడ్డి మీడియాతో మాట్లాడుతూ... అధికారంలో ఉన్న టిడిపి ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని పంట దిగుబడులకు గిట్టుబాటు ధరలను కల్పించి ప్రభుత్వమే పంట కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు పంటల భీమా పథకాన్ని ఉచితంగా రైతులకు ఏర్పాటు చేయాలని, పంట నష్టం జరిగిన వెంటనే రైతులను ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకోవాలని, అలాగే అనేక సమస్యలను రైతన్నలు ఎదుర్కొంటున్నారని వాటిని ప్రభుత్వం పరిష్కరించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గత 2019-24 సంవత్సరాలలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అధికారంలో ఉన్న కాలంలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను కల్పించి ఎం.ఎస్.పి కంటే అధిక ధరలతో ప్రభుత్వమే కొనుగోలు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఉచిత పంటల భీమా, ఇన్పుట్ సబ్సిడీ అందిస్తూ రబీ, ఖరీఫ్ కాలాల్లో రైతులకు అండగా నిలిచిందని తెలిపారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో రైతుల కోసం ఏర్పాటుచేసిన ఆర్బికే కేంద్రాలను నేడు టిడిపి ప్రభుత్వం నిర్వీర్యం చేయడం జరిగిందన్నారు. గత టిడిపి ప్రభుత్వం చంద్రబాబు పాలనలో రైతులు అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారని విమర్శించారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో వర్షాలు కురిసి పంటలు పండాయని, రాష్ట్రం సస్యశ్యామలంగా మారిందన్నారు. ఈ టిడిపి ప్రభుత్వం ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తానని, అలాగే రైతులకు 20వేల ఆర్థిక సహాయం అందిస్తానని మాయమాటలు చెప్పి ఎన్నికల్లో ఓట్లను దండుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను ప్రజలను నట్టేట ముంచారని విమర్శించారు.

టిడిపి ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ రైతు సోదరులకు అండగా పోరాటాలు చేస్తామని భరోసాని ఇచ్చారు. రాష్ట్రంలో ఎప్పుడు టిడిపి పాలన ఉన్నా కూడా రైతులకు వ్యతిరేకమే అని అన్నారు. ఈ ఆరు నెలల టిడిపి పాలనలో రైతులు పండించిన వరి ధాన్యానికి కనీస మద్దతు ధర కల్పించకుండా, విస్మరించడంతో రైతులు పంట సాగు కోసం చేసిన ఖర్చు కూడా వచ్చే పరిస్థితి లేదని, దిగుబడులను తక్కువ ధరలకు అమ్మాల్సిన పరిస్థితి నెలకొన్నది అన్నారు. ఈ విధంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో రైతుల సంక్షేమం కోసం 50 లక్షల మంది రైతులకు ఏడాదికి 1200 కోట్ల రూపాయలతో ఉచిత భీమా పథకాన్ని అమలు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి దక్కిందన్నారు. అలాగే ఉద్యానవన పంటలకు సంబంధించి విత్తనాల కొనుగోళ్లలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం 40% వరకు సబ్సిడీ అందించారని గుర్తు చేశారు. అయితే నేడు టిడిపి ప్రభుత్వంలో కనీసం 25 శాతం వరకు సబ్సిడీ అందించే పరిస్థితి లేదని విమర్శించారు.

ఎన్నికల ముందు ప్రజలను అమాయకులను చేసి సూపర్ సిక్స్ పథకాలని చెబుతూ మోసం చేశారని, వ్యవసాయానికి బడ్జెట్లో సరైన కేటాయింపులు కల్పించలేదని అన్నారు. టిడిపి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి రైతులను ఆర్థికంగా ఆదుకుంటామని చెప్పి నేడు ఆ ఊసే లేదని అన్నారు. రైతులను మోసం చేసి అధికారంలోకి వచ్చారని పేర్కొన్నారు.

వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఎల్లప్పుడు రైతుల పక్షాన నిలబడుతుందని అధికారంలో ఉన్న ప్రభుత్వానికి రైతులను ఆదుకోవాలని బాధ్యతలను గుర్తు చేస్తూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ, అన్ని జిల్లా కేంద్రాలలో జిల్లా కలెక్టర్లకు వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు.

వైఎస్ఆర్ పార్టీ రైతులకు న్యాయం చేసే వరకు పోరాటం సాగిస్తూనే ఉంటుందని, ప్రతిపక్ష పాత్ర పోషిస్తుందని అన్నారు. వైయస్ఆర్సీపీ ప్రభుత్వంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తూచా తప్పక నెరవేర్చారని గుర్తు చేశారు.

చంద్రబాబు నాయుడు ప్రజల వద్దకు వచ్చి గొంతెమ్మ కోరికలను చెప్పి హామీలను గుప్పించి సూపర్ సిక్స్ అనే పథకాలను చెప్పి ఓట్లను దండుకున్నారని, నేటికీ వాటిని ఎక్కడ నెరవేర్చిన పరిస్థితి లేదన్నారు.

రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి, అనానుకూల పరిస్థితులలో పంట నష్టం జరిగిన రైతులను ఆర్థికంగా ఆదుకోవాలని, విత్తనాలను, ఎరువులను రైతులకు సమ ృద్ధిగా అందించి సబ్సిడీ ఇవ్వాలని, ఉచిత పంటల భీమా పథకాన్ని అమలు చేయాలని, రైతులకు ఏడాదికి 20వేలు ఇస్తానని చెప్పిన హామీని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.

అన్ని విధాలుగా దగాచేసిన టిడిపి ప్రభుత్వానికి రైతన్నలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఎల్లప్పుడు అన్నదాతలకు అండగా నిలబడుతుందని హామీ ఇచ్చారు.



# మహానందిలో మెట్రో రైల్వే జీఎం పూజలు



**మహానంది,డిసెంబర్ 13, పల్లె వెలుగు** మెట్రో రైల్వే కార్పొరేషన్ చీఫ్ జనరల్ మేనేజర్ ఉదయ్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం రాత్రి మహానంది వచ్చారు. శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి వారి దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ఈ సందరరేగా వారు శ్రీ కామేశ్వరి దేవి, మహానందీశ్వర స్వామివారిని దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన పూజలు చేపట్టారు.

# శబరిమలకు ప్రయాణం




**మహానంది, డిసెంబర్ 13 ,పల్లె వెలుగు** మహానందిలోని పార్వతీపురం, ఈశ్వర్ నగర్, పరిసర గ్రామాల్లో అయ్యప్ప స్వామి దీక్ష స్వీకరించిన స్వాములు శుక్రవారం రాత్రి శబరిమలకు ప్రయాణం అయ్యారు. అయ్యప్ప స్వాములు శబరిమలకు వెళ్తున్న సందరరేగా బంధు, మిత్రులు మహానంది చేరుకొని అయ్యప్ప దీక్ష దారులను సాగనంపారు. స్వామియే శరణమయ్యప్ప అంటూ దీక్షదారులు భక్తిశ్రద్ధలతో అయ్యప్ప నామ స్మరణ చేస్తూ బయలుదేరారు.

# హామీల అమలులో ప్రభుత్వం విఫలం

**అమలాపురం,** టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు పూర్తయినా ప్రజలకిచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలం చెందిందని ఆరోపిస్తూ వైసీపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం అమలాపురంలోని భారీ ర్యాలీ నిర్వహించారు. కలెక్టరేట్ ముందు కొద్దిసేపు నిరసన ధర్నా నిర్వహించారు. వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ నాయకత్వంలో ఎమ్మెల్సీలు తోట త్రిమూర్తులు, కుడుపూడి సూర్యనారాయణ, బొమ్మి ఇజ్రాయిల్, జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్, మాజీ ఎంపీ చింతా అనురాధ, మాజీ ఎమ్మెల్యేలు చిర్ల జగ్గిరెడ్డి, గొల్లపల్లి సూర్యారావు, పొన్నాడ సతీష్‌కుమార్, పాముల రాజేశ్వరీదేవి, నేతలు పిల్లి సూర్యప్రకాష్, కొవ్వూరి త్రినాథరెడ్డి, పితాని బాలక ృష?, జిన్నూరి బాబి, పినిపే శ్రీకాంత్ ధర్నాలో పాల్గొన్నారు. అనంతరం విశ్వరూప్ ఆధ్వర్యంలో నేతలు కలెక్టరేట్‌లోకి వెళ్లి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డీఆర్వో మద న్‌మోహన్‌రావుకు అందజేశారు. అమలాపురం మున్సిపల్ చైర్మన్ రెడ్డి సత్యనాగేంద్రమణి, వైసీపీ నాయకులు చెల్లుబోయిన శ్రీనివాసరావు, కుడుపూడి భరత్‌భూషణ్, కాశి బాలమునికుమారి, మట్టపర్తి నాగేంద్ర, గొవ్వాల రాజేష్, కుడుపూడి భాగ్యలక్ష్మిబాబు, వంటెద్దు వెంకన్నాయుడు, పొగాకు శ్రీను, కుంపట్ల నాయుడు, తులా గోపాలక ృష?, జక్కంపూడి వాసు, జిల్లా నలుమూలల నుంచి వచ్చి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణ సీఐ పి.వీరబాబు ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

# అల్లు అర్జున్ అరెస్ట్‌పై స్పందించిన కేంద్రమంత్రి అశ్వినీ వైష?వ్

సినీ నటుడు అల్లు అర్జున్ అరెస్ట్‌పై కేంద్రమంత్రి అశ్వినీ వైష?వ్ స్పందించారు. రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక యంత్రాంగం వైఫల్యంతోనే సంధ్య థియేటర్ వద్ద దురెటన జరిగిందని, తమ తప్పును కప్పి పుచ్చుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్ట్ అంటూ కొత్త ప్రయత్నాలు చేస్తోందని విమర్శించారు.

రాష్ట్ర ప్రభుత్వం సినీ ప్రముఖులపై వరుస దాడులు చేయడాన్ని ఆపేసి... బాధితులను ఆదుకోవడంపై ద ృష్టి సారించాలని సూచించారు. క్రియేటివ్ ఇండస్ట్రీపై కాంగ్రెస్‌కు గౌరవం లేదని మరోసారి ఈ ఘటన ద్వారా రుజువైందన్నారు. ఆరోజు ఏర్పాట్లు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సంధ్య థియేటర్ వద్ద పూర్తి ఏర్పాట్లు చేయకపోవడం వల్ల దురెటన జరిగిందన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ఏడాది పాలనలో ఇలాంటి ఆనవాయతీ కొనసాగడం ఆందోళన కలిగించే అంశమన్నారు.

# తెగలూ పగలూ తెగని మణిపూర్ సమస్య!

ఏదో ఒక తత్వంలేని రాజకీయమే లేదు. అది సంకుచితమైతే చాలా ఇబ్బంది. ఇక అది మతం, తెగ చుట్టూ తిరిగేదైతే మరింత ఇబ్బంది. ఆ ఇబ్బంది తెచ్చే అనర్థం ఇంతనీ చెప్పలేం. మణిపూర్ హింసాకాండను ఈ కోణం నుంచి చూస్తేనే అర్థం చేసుకోగలం. మతం, ప్రాంతం, తెగ పునాదిగా రాజకీయాలను నడపటం నిప్పుతో చెలగాటమనటానికి దశాబ్దాలుగా రగులుతున్న అక్కడి వైషమ్యాలే నిదర్శనం.

మతం, ప్రాంతం, తెగ, భాషలనేవి ప్రజల అస్తిత్వాలే. కాదనలేం. ఇవి కొనసాగాలని కోరుకోటాన్ని తప్పుపట్టలేం! అస్తిత్వాల రక్షణ పోరాటాల్లో సందరాన్నీ బట్టి ఏదో ఒక పక్షం వైపున న్యాయమూ ఉండొచ్చు. దాన్నీ కాదనలేం. ఆ సహేతుకతనూ విస్మరించలేం. కానీ విశాల ఆధునిక ద ృక్పథాన్ని విస్మరించి అస్తిత్వాలనే పట్టుకుని వేలాడితే రాజకీయాలూ సంకుచితమవుతాయి. అస్తిత్వ అనుకూల వాదనల్లో ద్వేషంపాళ్లు పెరగటమూ అందుకే జరుగుతోంది. ప్రజాస్వామిక ప్రవర్తన పడిపోవటమూ కనిపిస్తోంది.

మణిపూర్‌లో మూడు ప్రధాన జన సమూహాలైన మెయిటీలు, కుకీలు, నాగాలు సంకుచిత అస్తిత్వ రాజకీయాలపై ఆధారపడి సంఘర్షించినప్పుడల్లా హింస పెట్రేగింది. ఏదో ఒక సమూహానికి అపరిమిత అధికారం తోడైతే పరిస్థితి మరింత విషమిస్తుంది. మెయిటీలు మణిపూర్‌లో అధిక సంఖ్యాకులు. జనాభాలో 53 శాతం వారే. వారు అనుసరించేది వైష?వ హిందూమతం. సారవంతమైన మైదాన భూములపై వారిదే ఆధిపత్యం. వ్యాపారాలు, పరిశ్రమలు, సేవలు, ఉద్యోగాలు, భవన నిర్మాణం, ప్రసారసాధనాలు... ఇవీ అవీ అని కాదు... ఆధునిక ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన అన్ని రంగాల్లోనూ మెయిటీలదే పైచేయి. రాజకీయాల్లో వారికి తిరుగులేదు. రాజకీయ పదవుల్లో కుకీలు, నాగాలు వారి దరిదాపులకు రాలేరు.

దేశంలో ఏదో ఒక రాష్ట్రంలో 50 శాతానికి పైగా ఒకే కులం వారు ఉండి.. ఆర్థికరంగంపై ఆధిపత్యాన్ని నెలకొల్పుకుని, మతపరంగా సంఘటిత శక్తిగా వ్యవహరిస్తూ, నిరంతరం సాంస్కృతికంగా తమని తాము ఉన్నతులుగా భావించుకుంటూ, రాజకీయ బలం చేజారకుండా పావులు కదుపుతుంటే ఎటువంటి పరిస్థితి తలెత్తుతుంది! దాన్ని మనం కలలో కూడా ఊహించలేం! కులవ్యవస్థను ఎంతగా తిట్టుకున్నా ఏ రాష్ట్రంలోనూ, ఏ ప్రాంతంలోనూ ఒక కులానికి 50 శాతం సంఖ్యా బలాన్ని అది కల్పించలేదు. 20శాతం ఓట్లున్న కులాలు ఒకటి రెండుంటేనే గొప్ప! ఒకవేళ ఉన్నా వాటి బలం ఒకచోట గాక అక్కడక్కడా చెల్లాచెదురై ఉంటుంది. ఏ కులానికి సంఖ్యాపరమైన ఆధిపత్యాన్ని ఇవ్వని ఈ వ్యవస్థే మన ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మగా కొందరు పాశ్చాత్య మేధావులు భావించారు. ఏ రకంగా చూసినా ఒక కులానికి 20 శాతం ఆధిపత్యం ఎక్కడా ఉన్నట్లు కనిపించదు. కానీ కుకీలు, నాగాలు మాత్రం మణిపూర్‌లో 50 శాతం పైగా ఆధిపత్యాన్ని చూస్తున్నామని భావిస్తున్నారు. అంతటి ఆధిపత్యం ఉన్న వాళ్లు వినయం ప్రదర్శిస్తూ వివేక ద ృష్టితో అభివ ృద్ధి ఫలాలు సమాజంలో ఇతర వర్గాలకు కొంతైనా చేరే ఏర్పాట్లను చేస్తే పరిస్థితి వేరేలా ఉంటుంది. మణిపూర్‌లో అది జరుగుతోందని చెప్పలేం.

బలమైన వర్గాలు ఆధిపత్య ప్రదర్శనలు చేసినా చేయకపోయినా... మితిమీరిన అసమానతలు వైషమ్య భావనలను పెంచుతాయి. చట్టబద్ధ పద్ధతుల్లోనే పైకి వచ్చామన్న భావన పైవర్గాలకు ఉండొచ్చు. పోటీ ప్రపంచంలో ప్రతిభతో నెగ్గామనే సిద్ధాంత ఊతమూ ఉండొచ్చు. అసమానతలు ఎంత పురాతనమైనవో వాటిని ప్రశ్నించే చరిత్రా అంతే పురాతనమైంది. తెగల అస్తిత్వంతో మమేకమయ్యే భావన బలంగా ఉన్నచోట తేలికగా సంఘటితమయ్యే అనుకూలతా ఉంటుంది. అట్లా ఉన్నచోట సంపదలో సముచిత వాటాలను ఆయుధబలంతో పొందాలన్న ప్రయత్నాలూ ఎక్కువగా ఉంటాయి. మణిపూర్‌లో నిరంతరం కాకపోయినా చాలా సందరాల్లో జరుగుతున్న చరిత్ర అదే!

మణిపూర్ మారణహోమాలను తరచి చూస్తే కనిపించేది ఈ ద ృశ్యమే. మెయిటీలు అక్కడి జనాభాలో 53 శాతం ఉన్నా వారు ప్రధానంగా ఉండేది ఇంఫాల్ (6 జిల్లాలు) లోయలోనే. దీని విస్తీర?ం 10 శాతం మాత్రమే. మిగతా 90 శాతం (10 జిల్లాలు) కొండ ప్రాంతాలే. కుకీలు(16శాతం), నాగాల (20 శాతం) నివాసం అక్కడే. ముస్లింలు 8.4 ఉంటారు. కుకీలు, నాగాలు ప్రధాన తెగలైనా వీటిల్లో చేరే అన్ని తెగలను లెక్కిస్తే మొత్తం 33కు పైనే ఉంటాయి. ఇక పోరాట మార్గం పట్టిన మిలిటెంట్ గ్రూపులు 30కు పైగా ఉన్నాయి. అంటే సగటున ఒక లక్షకు ఒక మిలిటెంట్ గ్రూప్ ఉన్నట్లు! మొత్తం జనాభానే 32 లక్షలకు కాస్త అటుఇటుగా ఉంటుంది. ప్రతి మిలిటెంటు గ్రూపూ ఏదో ఒక ప్రధాన తెగ, ఉపతెగ అస్తిత్వాల రక్షణకు పోరాడేవిగా ప్రకటించుకున్నాయి. మెయిటీ, కుకీ, నాగాలుగా వర్గీకరించి ప్రజలను పిలవటం ఇప్పుడు సాధారణమైనా ఒకప్పుడు పలు తెగలను విడివిడిగానే పిలిచేవారు. బ్రిటిష పాలకులు తమ పాలనా సౌలభ్యం కోసం సన్నిహితంగా ఉన్న తెగలను కలిపేసి పెద్ద సమూహాలుగా వర్గీకరించారు. నాగాలు, కుకీల జాబితాలో చాలా తెగలను అలాగే కలిపేశారు. వైష?వాన్ని అనుసరించే తెగలను మెయిటీలుగా వర్గీకరించారు. ఏకీకరణ బాగా జరిగి మెయిటీల్లో ఐక్యత బాలా బలపడింది.

కులాలను క ృత్రిమంగా వర్గీకరించి వందల ఏళ్ల నుంచి అవి స్థిరంగా ఉన్నట్లుగా ఎలా నమ్మేటట్లు చేయగలిగారో ఈశాన్య భారత తెగల విషయంలోనూ అలాగే చేశారు. జనాభా లెక్కలతో కులాలకు కొత్త బలాన్ని బ్రిటిష పాలకులు కలగచేశారన్న వాదనా ఉంది. ఎన్నికల రాజకీయాలు కులాల అస్తిత్వాలను ఇంకా గట్టిపరచాయి. మిలిటెంట్ గ్రూపుల్లో కుకీ, నాగాలతో పాటు మెయిటీలు కూడా ఉన్నారు. ఒక దశలో కుకీల్లో 22 మిలిటెంట్ గ్రూపులు ఉంటే మెయిటీల్లో 10, నాగాల్లో 2 ఉండేవి. ఈ మిలిటెంట్ గ్రూప్‌ల్లో ఇప్పటికీ కొన్ని కొనసాగుతున్నాయి. కమ్యూనిస్టు భావజాలంతో ప్రేరణ పొందినవి కూడా వీటిల్లో ఉన్నాయి. లెనిన్ ప్రతిపాదించిన జాతుల స్వయంనిర?యాధికార సిద్ధాంతం అందుకు కారణం.

మణిపూర్ తెగల సంఘర్షణకు చాలా చరిత్ర ఉంది. దాని వెనుక భూముల కోసం ఆరాటాలూ ఉన్నాయి. ప్రాంతాలపై ఆధిపత్యాల కోసం పెనుగులాటలూ ఉన్నాయి. ఉద్యోగాల్లో విద్యా సీట్లల్లో వాటాలు కాపాడుకోవాలన్న వ్యూహాలూ ఉన్నాయి. కిందటి ఏడాది మే నెల నుంచి మెయిటీలు%--%కుకీల మధ్య మొదలైన హింసకు రిజర్వేషన్ల వ్యవహారంలో హైకోర్టు ఇచ్చిన ఆదేశమే ప్రధాన కారణమైంది. మెయిటీలు తమను ఎస్టీల్లో చేర్చాలని 40 ఏళ్ల నుంచి డిమాండు చేస్తున్నారు. ఆ మేరకు కేంద్రానికి సిఫార్సుచేస్తూ నివేదికను పంపాలని రాష్ట్రాన్ని ఆదేశించాలని మెయిటీలు పిటీషను వేశారు. హైకోర్టు ఆ మేరకు ఆదేశాలు ఇవ్వటంతో కుకీలు, నాగాలు భగ్గుమన్నారు. కొండ ప్రాంతాల్లో గిరిజనేతరులు భూములు కొనటంపై నిషేధం ఉంది. 10 శాతం భూభాగంలో 50 శాతానికి పైగా జనాభా సర్దుకోవటం కష్టమనే వాదనను మెయిటీలు ఎప్పటి నుంచో చేస్తున్నారు. ఒకప్పుడు తామూ ఎస్టీలుగానే ఉన్నామనీ దాన్ని పునరుద్ధరణను మాత్రమే కోరుతున్నామని మెయిటీలు చేస్తున్న వాదనను అంగీకరిస్తే మణిపూర్ సామాజిక స్వరూపమే మారిపోతుంది. మెయిటీలకు కొండ ప్రాంతాల్లో భూములను కొనుగోలు చేసే అవకాశం లభిస్తుంది. ఇక మెయిటీలను 1995లోనే ఓబీసీలుగా గుర్తించారు. రెండు ఉపతెగలను కూడా 1956లోనే ఎస్సీల జాబితాలో చేర్చారు.